ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:195 శనివారం 6-9-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం..

**(అమెరికానుంచి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యాలను అమెరికా పూర్తిగా కోల్పోయిందని, ఆ దేశాలు ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయని ట్రంప్పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు."మనం భారత్, రష్యాలను చీకటి చైనాకు కోల్పోయినట్టు కనిపిస్తోంది. ఆ 3 దేశాలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా" అంటూ ట్రంప్ తన పోస్ట్‌లో వ్యంగ్యంగా రాసుకొచ్చారు.ఈ వారం ప్రారంభంలో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ ముగ్గురు నేతలు ఇంధనం, భద్రత వంటి పలు కీలక రంగాల్లో సహకారంపై చర్చించారు. ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్యం వంటి అంశాల్లో ఈ మూడు దేశాలు అమెరికాతో విభేదిస్తున్న విషయం తెలిసిందే.ఢిల్లీ, మాస్కో, బీజింగ్‌ల మధ్య బలపడుతున్న బంధాన్ని ట్రంప్ ఇంత బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దశాబ్దాలుగా చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా చూస్తోంది. రిపబ్లికన్లు, డెమొక్రాట్లు అనే తేడా లేకుండా అన్ని అమెరికా ప్రభుత్వాలు న్యూఢిల్లీతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చాయి. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత ఆయన నిర్ణయాలతో పరిస్థితి సమూలంగా మారిపోయింది.సుంకాలు విధిస్తుండడంతో ఇరుదేశాల మధ్య ఎడం పెరిగిపోయింది.

## న్యాయం వేగంగా,
# సులభంగా అందాలి





**విశాఖ, సెప్టెంబరు 5:లక్ష్యం న్యూస్**

వివాదాల పరిష్కారానికి కోర్టుల బయట ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించాలని, న్యాయవ్యవస్థలో ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల (ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్) ద్వారా ప్రజలకు న్యాయం మరింత వేగంగా, సమర్థవంతంగా అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఈజ్ ఆఫ్ జస్టిస్' ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ ద్వారా కేసు అప్‌డేట్స్ వంటి సౌకర్యాలు కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ సాంకేతిక మార్పులతో న్యాయ ప్రక్రియ సామాన్యులకు మరింత చేరువవుతుందని అన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహలతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. వీరితో పాటు పలువురు ఇతర న్యాయమూర్తులు, సీనియర్ న్యాయ నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం ను కలిసిన
# మంత్రి రామానాయుడు దంపతులు



విశాఖ, సెప్టెంబరు 5: లక్ష్యం న్యూస్

ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమార్తె వివాహానికి హాజరు కావాలంటూ పవన్ ను స్వయంగా ఆహ్వానించారు. మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్ తో మంత్రి నిమ్మల సతీసమేతంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా, ఈ నెల 24వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరగనున్న తన కుమార్తె శ్రీజ వివాహ వేడుకకు రావాలని కోరుతూ పవన్ కల్యాణ్ కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా సాగింది.ఈ విషయాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. పవన్ కల్యాణ్ ను తన కుమార్తె పెళ్లికి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వీడియోను కూడా ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.

# నాకు స్వార్థం ఉంది..



**హైదరాబాద్ లక్ష్యం న్యూస్**

"నాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే నేను కూడా రెండోసారి సిఎం కావాలని అనుకుంటున్నాను. అలాగని 'నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను... మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి' అని నేను అడగడం లేదు. మీతో పాటే నేను కూడా కష్టపడతాను" అని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మూతపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గురుపూజోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు.విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్యను అందిస్తామని అందరం ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసేలా ప్రోత్సహిద్దామని ఆయన అన్నారు.ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమని వ్యాఖ్యానించారు. నేను కూడా విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని హామీ ఇచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని ముఖ్యమంత్రి అన్నారు. చాలాచోట్ల కేజీ టు పీజీ ఉచిత విద్య అందడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు.ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే అన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో గురుపూజోత్సవం జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు.తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ అని వ్యాఖ్యానించారు. విద్యాశాఖను తీసుకోవద్దని, ఆ శాఖ వివాదాస్పదం అని తనకు సూచించినా, తానే స్వయంగా ఆ శాఖను తన వద్ద ఉంచుకున్నట్లు చెప్పారు.

# ఎమ్మెల్యేలు కోరుకుంటే
## రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి..

హైదరాబాద్ లక్ష్యం న్యూస్



తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని ఆయన పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళుతున్నామని తెలిపారు.శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, క్రమశిక్షణ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సీబీఐలో కొన్ని లోపాలున్న మాట వాస్తవమేనని ఆయన అన్నారు.

## 2309 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణం..



అమరావతి లక్ష్యం న్యూస్

ఏపీ లో గ్రామీణ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,309 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు) నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు . ఈ మేరకు, జాతీయ ఆరోగ్య మిషన్ (కింద రూ.217.10 కోట్ల నిధులను విడుదల చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.వీటికి అదనంగా, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద మరో 696 కొత్త భవనాల నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. ప్రతి హెల్త్ క్లినిక్ యూనిట్ నిర్మాణానికి మొత్తం రూ.55 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఇందులో భవన నిర్మాణం కోసం రూ.42 లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ, నీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం మరో రూ.13 లక్షలు వినియోగించనున్నారు.గ్రామీణ, ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో నివసించే నిరుపేద ప్రజలకు మెరుగైన, సులభతరమైన వైద్య సేవలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించవచ్చని, అదే సమయంలో ఆరోగ్య సంబంధిత అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కలుగుతుందని వారు భావిస్తున్నారు.

## ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం

**మంగళగిరి లక్ష్యం న్యూస్**

చంద్రబాబు గారూ... మీరు అనుకున్నంత పనీ చేశారు అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా సంపదను కొల్లగొడుతోందని, కమీషన్ల కోసం ప్రభుత్వ ఆస్తులను తమ వారికి కట్టబెడుతోందని అన్నారు . ఎన్నికల ముందు సంపద సృష్టిస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల్లా పంచుతున్నారని ఆన్నారు . తమ ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం, అవినీతికి పరాకాష్ఠ అని జగన్ అభివర్ణించారు.

**కమీషన్ల కోసమే ప్రైవేటీకరణ**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వెనుక భారీ కుట్ర ఉందని జగన్ ఆరోపించారు. "ప్రజల ఆస్తులను దోచుకోవడానికే మీరు మంత్రివర్గ సమావేశాలు పెడుతున్నట్టుంది. కమీషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ద్వారా మీరు చరిత్రహీనులుగా మిగిలిపోతారు" అని చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నిర్ణయం రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన జగన్ వ్యక్తం చేశారు.

**మా హయాంలో 17.. మీ హయాంలో సున్నా**

రాష్ట్రంలో వైద్య విద్య అభివృద్ధిపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదని జగన్ విమర్శించారు. "1923 నుంచి 2019 వరకు రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉంటే, పద్మావతి కాలేజీతో కలిపి 12 ఉన్నాయి. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న మీరు ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ అయినా కట్టారా? మేం ఐదేళ్లలో 17 కొత్త కాలేజీలు ప్రారంభిస్తే, వాటిలో 5 ఇప్పటికే పనిచేస్తున్నాయి. మీరు బాధ్యతగా పూర్తి చేసి ఉంటే ఈ ఏడాదికి మిగిలిన కాలేజీల్లో కూడా తరగతులు మొదలయ్యేవి కదా?" అని జగన్ ప్రశ్నించారు.

**విద్యార్థులకు తీరని అన్యాయం**

వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు 2,360 నుంచి 4,910కి పెరిగాయని, తమ హయాంలోనే సుమారు 800 కొత్త సీట్లు అందుబాటులోకి వచ్చాయని జగన్ గుర్తుచేశారు. "తమ పిల్లలను డాక్టర్లను చేయాలని తల్లిదండ్రులు ఆస్తులు అమ్ముకుని ఉక్రెయిన్, రష్యా వంటి దేశాలకు పంపిస్తున్నారు. అలాంటిది, మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తున్న వైద్య విద్యను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు.



**భూముల కోసమే కుట్రపూరిత ప్లాన్**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రావడం వల్ల ఆ ప్రాంతాల్లో భూముల విలువ అమాంతం పెరిగిందని, ఆ భూములు, భవనాలను కొట్టేయడానికే ప్రైవేటీకరణ ప్లాన్ వేశారని జగన్ ఆరోపించారు. "పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ సీట్లు ఇస్తే, వద్దంటూ లేఖ రాసినప్పుడే మీ కుట్ర బయటపడింది. పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందకుండా అడ్డుకుంటున్నారు" అని విమర్శించారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాలు సమతుల్యంగా ఉండాలన్న కనీస అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.

**ఆరోగ్యశ్రీని చంపేశారు**

రాష్ట్ర ప్రజలకు సంజీవని లాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "గత 15 నెలల్లో నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఇవ్వాల్సిన రూ.4,500 కోట్లకు గాను కేవలం రూ.600 కోట్లు చెల్లించి, దాదాపు రూ.4,000 కోట్లు ఎగ్గొట్టారు. దీనివల్ల పేదలకు వైద్యం అందకుండా పోయింది" అని అన్నారు. రూ.1000 దాటిన ప్రతీ వైద్యానికి వర్తించేలా, 3,257 ప్రొసీజర్లకు ఉచిత వైద్యం అందించే పథకాన్ని భ్రష్టు పట్టించారని జగన్ ఆరోపించారు.

**'ఆరోగ్య ఆసరా'కు మంగళం**

శస్త్రచికిత్స చేయించుకున్న పేదలకు విశ్రాంతి సమయంలో నెలకు రూ.5 వేలు అందించే 'ఆరోగ్య ఆసరా' పథకాన్ని కూడా ప్రభుత్వం సమాధి చేసిందని జగన్ విమర్శించారు. ఈ పథకానికి 15 నెలల్లో చెల్లించాల్సిన రూ.600 కోట్లను పూర్తిగా ఎగ్గొట్టారని ఆయన తెలిపారు. తమ హయాంలో 95 శాతం కుటుంబాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చామని, ఇప్పుడు కొత్తగా ఇన్సూరెన్స్ పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని జగన్ అన్నారు.

# ఒకే జీఎస్టీ వేయలేం..



**(న్యూ ఢిల్లీ నుంచి)**

దేశవ్యాప్తంగా 'ఒకే దేశం-ఒకే పన్ను' విధానాన్ని అమలు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విలాసవంతమైన బెంజ్ కారుపై, సామాన్యుడు వాడే హవాయి చెప్పులపై ఒకే రకమైన పన్ను విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆమె తేల్చి చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక అభివృద్ధిలో తీవ్ర అసమానతలు ఉన్నాయని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను రేటును అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు.ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీని ప్రవేశపెట్టిన దివంగత నేత అరుణ్ జైట్లీతో తనకు జరిగిన సంభాషణను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. "బెంజ్ కారును, హవాయి చెప్పులను ఒకే గాటన కట్టి ఒకే పన్ను విధించగలమా? అని జైట్లీ గారు అనేవారు. బెంజ్ కారు కొనే వ్యక్తి ఎక్కువ పన్ను చెల్లించగలడు. కానీ, హవాయి చెప్పులు కొనే సామాన్యుడు అంత భారం మోయలేడు. అందుకే ప్రస్తుతానికి దేశంలో ఒకే జీఎస్టీ రేటు లేదు. అలా చేయడం అన్యాయం అవుతుంది" అని నిర్మల వివరించారు.దేశంలోని అన్ని ప్రాంతాలు సమానంగా ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఒకే పన్ను విధానం గురించి ఆలోచించగలమని ఆమె తెలిపారు. ప్రభుత్వం తగ్గించిన పన్నుల ప్రయోజనాలు పూర్తిగా వినియోగదారులకు చేరేలా కఠినమైన పర్యవేక్షణ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.ఇదే సమయంలో, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే ఆలోచన ప్రస్తుతానికి లేదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అలాగే, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పునరుద్ధరించే ప్రణాళికలు కూడా లేవని ఆమె తేల్చి చెప్పారు.

# సంపాదకీయం

## కర్మ రిటర్న్స్...

రాజకీయాలు చేయవచ్చు కానీ.. ప్రత్యర్థి పార్టీలు లేకుండా చేయాలని.. వాటిని నిర్వీర్యం చేయాలన్న ప్రయత్నం అత్యంత ప్రమాదకరం. అది వికటిస్తే ఏ స్థాయిలో ఉంటుందో ఇప్పుడు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు తెలుస్తోంది. సొంత కుమార్తె కవిత ఆరోపణలతో కెసిఆర్ పార్టీ ఇప్పుడు సతమతం అవుతోంది. ఆ పార్టీ అసలు తెలంగాణలో నిలబడుతుందా? లేదా? అన్న అనుమానం కలుగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గౌరవప్రదమైన సీట్లను సాధించింది కేసీఆర్ పార్టీ. కానీ అక్కడకు ఎనిమిది నెలల వ్యవధిలోనే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కలేదు. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని ఆ పార్టీలో ప్రకంపనలు రేగుతున్నాయి. ఒకవైపు పార్టీ పతనం అవుతుండగా.. మరోవైపు ఆ కుటుంబం సైతం ప్రజల్లో చులకన అవుతోంది. అయితే ఈ విషయంలో కెసిఆర్ మాదిరిగానే జగన్ పరిస్థితి ఉంది.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకనుమరుగైతే తప్ప తన పార్టీ బతకదని కెసిఆర్ కు తెలుసు. పోనీ తన మాటను గౌరవించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నైనా గౌరవంతో చూశారా అంటే అది లేదు. ఆ పార్టీని ఎంత దెబ్బతీయాలో అంతలా తీశారు. కాంగ్రెస్ పార్టీ నేతలతోనే కాంగ్రెస్కు వెన్నుపోటు పొడిపించిన ఘనత కూడా కెసిఆర్ కే దక్కుతుంది. అందుకే కర్మఫలం అనేది ఎవ్వరికీ విడిచిపెట్టదు. ఇప్పుడు కెసిఆర్ కు జరుగుతోంది అదే. ముందు ఆ పార్టీ బతుకుతుందా? లేదా? అన్నది చూడాలి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం తెలుగుదేశం పార్టీని పూర్తిగా నాశనం చేయాలని చూశారు. ఆ పార్టీని దారుణంగా దెబ్బతీయాలని ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరకు ఎన్టీఆర్ కూతురు, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ని నిండు సభలో అవమానించారు. తన సహచరులు దారుణ వ్యాఖ్యలు చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అంతటితో ఆగకుండా చంద్రబాబును జైల్లో పెట్టించారు. అప్పటి కొందరు కేంద్ర పెద్దల సాయంతో తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడానికి పన్నాగం పన్నారు. అయితే ఆయన ఒకటి తలిస్తే.. ప్రజలు ఒకటి తలచినట్టు.. తెలుగుదేశం పార్టీకి విజయం అందించి. జగన్మోహన్ రెడ్డి పన్నాగాన్ని తిప్పికొట్టారు ప్రజలు. అయితే ఇప్పుడు కర్మఫలం జగన్మోహన్ రెడ్డికి సైతం విడిచిపెట్టడం లేదు. ఏ పార్టీని నాశనం చేయాలని చూశారో.. ఏ కూటమి పార్టీలను తక్కువ చేసి మాట్లాడారో.. మీరు నా వెంట్రుక కూడా పీకలేరు అన్నారో.. ఇప్పుడు అదే జరిగింది. కర్మఫలం అనేది జగన్మోహన్ రెడ్డికి వెంటాడడం ప్రారంభించింది.తెలంగాణలో కేసీఆర్కు కాలేశ్వరం ప్రాజెక్ట్.. ఏపీలో జగన్మోహన్ రెడ్డికి మద్యం కుంభకోణం.. ఈ రెండు ఇప్పుడు వెంటాడుతున్నాయి. కాలేశ్వరం ప్రాజెక్టుతో కాసులు కొల్లగొట్టారు నాటి పాలకులు. మద్యం కుంభకోణంలో 18 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని పక్కకు తప్పించారు. అందుకే ఇప్పుడు ఏ పార్టీలు నిర్వీర్యం కావాలని కోరుకున్నారో.. ఇప్పుడు అదే పార్టీలు కర్మఫలం రూపంలో వెంటాడుతున్నాయి. కర్మ ఫలం అంటే ఇప్పుడు సరికొత్త నిర్వచనం గా కెసిఆర్, జగన్మోహన్ రెడ్డిలను చూపిస్తున్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల జోలికి పెద్దగా వెళ్లదు. తమ పార్టీలో విలీనం చేసుకునేందుకు ప్రయత్నించదు. అవసరమైన సమయంలో ప్రాంతీయ పార్టీలకు చెందిన రాజ్యసభ సభ్యులను తమ పార్టీకి చేర్చుకుంటుంది కానీ, దేశంలో ప్రాంతీయ పార్టీలను తనలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. ఎందుకంటే బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆ రాష్ట్రాల్లో ఎక్కువ శాతం ఓట్లు కలిగి ఉంటాయి. జాతీయ పార్టీలకు మించి ప్రాంతీయ పార్టీలకు ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. అందుకే వాటిని భయపెట్టో, బతిమాలో తమకు మద్దతును తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప విలీనం అన్న ప్రశ్నే ఉత్పన్నం కాదన్నది ఇప్పటి వరకూ జరిగిన రాజకీయ పరిణామాలు చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది... మహారాష్ట్రలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ వంటి సంస్థలతో భయపెట్టి శివసేనను చీల్చింది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ జోలికి పోలేదు. ఇక ఢిల్లీలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై కేసులు బనాయించి జైల్లోకి తోసి ఢిల్లీలో అధికారంలోకి రాగలిగింది. అదే సమయంలో తమిళనాడులో డీఎంకే జోలికి కూడా పోలేదు. అక్కడ అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకుంది. ఇప్పుడు విజయ్ పార్టీతో పొత్తుకు ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోనూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలతో కూటమితో ఉన్నప్పటికీ అక్కడ కూటమికి ప్రత్యర్థిగా ఉన్న జగన్ జోలికి బీజేపీ వెళ్లడం లేదు. జగన్ మద్దతు ఎప్పటికైనా తమకు అవసరమని భావించడంతోనే పదకొండు నెలల నుంచి జగన్ పై ఉన్న కేసులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తాజాగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని కూడా అదే రకంగా దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది. అవసరమైతే పొత్తు పెట్టుకోవడం లేకుంటే తమకు అవసరమైన సమయంలో మద్దతు ఇచ్చేలా వ్యవహరిస్తుందే తప్ప తన పార్టీలో విలీనం చేసుకునే ప్రయత్నం చేయదు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఒంటరిగా పోటీ చేయాలని బీజేపీ గట్టిగా భావిస్తుంది. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని ఇప్పటికే నేతలు స్పష్టం చేశారు. అవసరమైతే రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి రావడానికి అవసరమైన మద్దతు పొందేందుకు మాత్రమే ప్రయత్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జగన్ ను కానీ, తెలంగాణలో కేసీఆర్ ను కాని బీజేపీ తమకు వ్యతిరేకంగా మలచుకోదు. జగన్, కేసీఆర్ లు కాంగ్రెస్ కు శత్రువులు కావడంతో తమకు మిత్రులుగానే చూడాలనుకుంటుంది. అదే బీజేపీ స్ట్రాటజీ. రానున్న కాలంలోనూ ఏపీ, తెలంగాణలలో అలాగే ఆ పార్టీ రాజకీయంగా అడుగులు వేయనుంది. అందుకే జగన్, కేసీఆర్ లకు వచ్చే ముప్పు లేదన్నది వాస్తవం

## అంత్యక్రియల ఊరేగింపులో జరిగిన ఘర్షణ లో పలువురికి గాయాలు.. ఎస్ ఐ టి శివరామకృష్ణ

**యడ్లపాడు సెప్టెంబర్ 5 లక్ష్యం న్యూస్**



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో అంత్యక్రియల ఊరేగింపులో జరిగినఘర్షణలో పలువురికి గాయాలు. ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు తిమ్మాపురం గ్రామానికి చెందిన బిరుదు మైకిలి అమ్మమ్మ బిరుదు కోటేశ్వరమ్మ మృతి చెందగా అంత్యక్రియల కోసం ఊరేగింపుగా స్మశానవాటికి తీసుకెళు తుండగా తిమ్మాపురం గ్రామంలో కొత్తగా నిర్మించిన అండర్‌పాస్ టర్నింగ్ వద్దకు చేరుకున్నప్పుడు, మృతురాలు కోటేశ్వ రమ్మ తరపు బంధువులు నరసరావుపేట నుండి వచ్చి, వారు అంత్యక్రియల ఊరేగింపు సమయములో చిన్నపాటి గొడవపడి ఆ గొడవలో ఒకరినొకరు నెట్టుకోవడం జరిగి పెద్ద ఘర్షణగా మారిందని ఈ క్రమంలో వారు కత్తులు, కర్రలతో తిమ్మాపురం గ్రామానికి చెందిన మైకిలి బంధువులను దాడి చేసి కొట్టగా ఆ దాడిలో పలువురికి గాయాలు అయ్యాయని, గాయపడిన వారు చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్నారు.ఈ విషయమై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

## ఇండియా కు
# ఆరు ప్రధాన సవాళ్లు..

గోరఖ్‌పూర్ 999

భారతదేశ జాతీయ భద్రతకు సంబంధించి 6 సవాళ్లు ఉన్నాయని, వీటిని ఎదుర్కొనేందుకు దేశం నిరంతరం సిద్ధంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో యుద్ధాలు కేవలం భూమి, ఆకాశం, సముద్రానికే పరిమితం కావని, బహుముఖ రంగాల్లో పోరాటానికి సన్నద్ధం కావాలని అనిల్ చౌహాన్ పిలుపునిచ్చారు.గోరఖ్‌పూర్‌లో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లలో చైనాతో పరిష్కారం కాని సరిహద్దు వివాదమే అతిపెద్దదని సీడీఎస్ చౌహాన్ నొక్కిచెప్పారు. "వేయి గాయాలతో భారత్‌ను దెబ్బతీయాలి" అనే పాకిస్థాన్ ప్రాక్సీ యుద్ధ వ్యూహం 2 ప్రధాన సవాల్ అని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యలు తాత్కాలికమైనవి కావని, నిరంతరంగా కొనసాగుతున్నాయని, అందుకే వ్యూహాత్మక సంసిద్ధత అత్యంత అవసరమని ఆయన తెలిపారు.సీడీఎస్ వివరించిన ఇతర సవాళ్లలో పొరుగు దేశాల్లో నెలకొన్న రాజకీయ, సామాజిక, ఆర్థిక అస్థిరత మూడోదిగా ఉంది. దీనివల్ల బయటి శక్తులు జోక్యం చేసుకునేందుకు ఆస్కారం ఏర్పడుతోందని ఆయన అన్నారు. యుద్ధ స్వరూపం పూర్తిగా మారిపోవడం నాలుగో సవాల్ అని, ప్రస్తుతం స్పేస్, సైబర్‌స్పేస్ వంటి రంగాలకు కూడా పోరాటాలు విస్తరించాయని వివరించారు. పాకిస్థాన్, చైనాల అణ్వాయుధ సామర్థ్యాలు ఐదో సవాల్ కాగా, సైనిక టెక్నాలజీలో వస్తున్న వేగవంతమైన మార్పులు ఆరో సవాల్ అని ఆయన పేర్కొన్నారు.ఇదే సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రస్తావిస్తూ, ఆ మిషన్ సమయంలో సాయుధ దళాలకు పూర్తి కార్యాచరణ స్వేచ్ఛను ఇచ్చారని జనరల్ చౌహాన్ వెల్లడించారు. "మా లక్ష్యం ప్రతీకారం



తీర్చుకోవడం కాదు, మా సహనానికి ఒక లక్ష్మణరేఖ గీయడం మాత్రమే" అని ఆయన అన్నారు. ఆ సమయంలో లక్ష్యాల ఎంపిక, దౌత్యపరమైన చర్చల్లో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

# సీబీఐ కేసు తేలేనా...

## బీజేపీ కోర్టులోకి బంతిని నెత్తిన రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**

ఇటీవల కాలంలో రాష్ట్రమంతా కాళేశ్వరం ప్రాజెక్టు, కేసీఆర్, హరీశ్‌రావు పేర్లు విస్తృతంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ద్వారా విచారణ చేపట్టి, ఆ కమిషన్ నివేదికపై అసెంబ్లీలోనూ చర్చ జరపడమే.చర్చ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోని లోపాలు, అవినీతి ఆరోపణలు, జరి గిన అవకతవకలను బయటపెట్టేందుకు కేసును సీబీఐకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభు త్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కానీ దర్యాప్తు చేపట్టే సీబీఐపైనే పెదవి విరుపులు కనిపిస్తున్నాయి. గత కొన్ని ఏళ్లుగా సీబీఐ చేపట్టిన కేసులు, శిక్షా రేటు, నేర నిరూపణ వంటి అంశాలు ఈ నిర్లిప్తతకు కారణం అవుతున్నాయి.సీబీఐ పనితీరు రోజురోజుకీ నిరాశాజనకంగా ఉంటోందనే వాదన వినిపిస్తోంది. అవినీతి కట్టడికి ప్రతి రాష్ట్రంలో ఏసీబీ ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఉండాలనే ఉద్దేశంతో సంక్లిష్టమైన, హైప్రొఫైల్ కేసుల్ని సీబీఐకి అప్పగిస్తూ వస్తున్నారు. కానీ గత రెండు దశాబ్దాలుగా కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా సీబీఐకి మాత్రం చెడ్డపేరు వస్తున్నది. సీబీఐ గణాంకాలు పరిశీలిస్తే ఆ సంస్థ ఛేదించిన కేసుల కంటే, పెండింగ్ కేసులే అధికంగా ఉన్నాయని స్పష్టమవుతున్నది. సీబీఐ దర్యాప్తు చేస్తున్న 7,072 అవినీతి కేసుల విచారణ వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో 379 కేసులు 20 సంవత్సరాలకు పైగా ఉన్నాయని సెంట్రల్ విజి లెన్స్ కమిషన్(సీవీసీ) తాజా వార్షిక నివేదిక తెలిపింది. డిసెంబర్ 31, 2024 నాటికి మొ త్తం కేసుల్లో 1,506 కేసులు మూడు సంవత్సరాల కంటే తక్కువ కాలం, 791 కేసులు మూడు నుంచి ఐదు ఏళ్ల మధ్య, 2,115 కేసు లు ఐదు నుంచి 10 ఏళ్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.2,281 అవినీతి కేసు లు 10 నుంచి 20 ఏళ్లుగా, 379 కేసులు 20 ఏళ్ల కంటే ఎక్కువ కాలం విచారణ పెండింగ్‌లో ఉన్నాయని యాంటీ కరప్షన్ వాచ్ డాగ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక తెలిపింది. నివేదిక ప్రకారం సీబీఐ, నిందితులు దాఖలు చేసిన 13,100 అప్పీళ్లు వివిధ హైకోర్టులు, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నా యి. వీటిలో 606 అప్పీళ్లు 20 ఏళ్లకు పైగా, 1,227 అప్పీళ్లు 15 నుంచి 20 ఏళ్లు, 2,989 అప్పీళ్లు 10 నుంచి 15 ఏళ్లు, 4,059 అప్పీళ్లు ఐదు నుంచి 10 ఏళ్లు, 1,778 అప్పీళ్లు రెండు నుంచి ఐదు ఏళ్లు, 2,441 అప్పీళ్లు రెండేళ్ల లోపు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. 2024లో 644 కేసుల్లో తీర్పులు వెలువడ్డాయి.వీటిలో 392 కేసుల్లో దోషులు, 154 కేసుల్లో నిర్దోషులుగా తేలారు. 21 కేసులను డిస్‌ఛార్జ్ చేయగా, 77 కేసులను ఇతర కారణాలతో కొట్టివేసినట్లు తెలిపింది. 2024 చివరి నాటికి, అవినీతియేతర కేసులు సహా 11,384 కోర్టు కేసులు వివిధ కోర్టులలో విచారణలో పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేసింది. 2024లో సీబీఐ 807 కేసులు నమోదు చేసిందని, వాటిలో 674 సాధారణ కేసులు కాగా, 133 ప్రాథమిక విచార ణలు ఉన్నాయని సీవీసీ నివేదిక పేర్కొంది.807 కేసుల్లో 111 కేసులు న్యాయస్థానాల ఆదేశాల మేరకు, 61 కేసులు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చి న సూచనల ఆధారంగా విచారణ చేపట్టినట్లు తెలిపింది. 2024లో 1,005 కేసుల్లో సీబీఐ దర్యాప్తు పూర్తి చేయగా ఏడాది చివరినాటికి మొత్తం 832 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. డిసెంబర్ 31, 2024 నాటికి సీబీఐ నమోదు చేసిన మొ త్తం 529 అవినీతి కేసులు దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 56 కేసులు ఐదేళ్లకు పైగా, 60 కేసులు మూడేళ్లకుపైగా, 64 కేసు లు రెండేళ్లకుపైగా, 64 కేసులు మూడేళ్లకుపైగా, 108 కేసులు ఏడాది నుంచి రెండేళ్ల లోపు, 241 కేసులు ఏడాది కంటే తక్కువ కా లంగా పెండింగ్‌లో ఉన్నాయి. సీబీఐతో పాటు ఈడీని కుడా రాజకీయ జోక్యం లేకుండా స్వయం ప్రతిపత్తి గల సం స్థలుగా తీర్చిదిద్దనంతవరకు ఆ సంస్థలు ప్ర త్యర్థి రాజకీయ నాయకులపై చేసే దాడులు, పెట్టే కేసులపై అనేక అనుమానాలు, ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. సీబీఐ విచారించిన కేసు ల్లో 2021 నాటికి శిక్షా రేటు 60 శాతంగా ఉంది.ఈ శిక్షా రేటు 2010కి ముందు 70 శాతం వరకు ఉండేది. మద్రాస్ హైకోర్టుకు సమర్పించిన సమాచారాన్ని బట్టి సీబీఐ పెట్టిన కేసుల్లో 40 శాతం కూడా నేర నిరూపణ కాలేదు. సీబీఐ నేరారోపణ చేసినట్ల యతే నేరం నిరూపించాల్సిన బాధ్యత సీబీఐపైనే ఉంటుంది. కానీ సగం కేసుల్లో కూడా నేర నిరూపణ చేయకపోవడం గమనార్హం.ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేరం ఆరోపిస్తుంది. ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తి తాను నిర్దోషినని నిరూపించుకోవాలి. కానీ ఈడీకి నేర నిరూపణ బాధ్యత ఉండదు. లో క్‌సభలో ఆర్థికశాఖ సహాయ మంత్రి చెప్పిన వివరాల ప్రకారం 2004- మధ్యకాలం లో 112 ఈడీ సోదాలు జరిగాయి. వీటిలో రూ. 5,346.16 కోట్ల ఆస్తులను అటాచ్ చేశా రు. 104 ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు నమోదయ్యాయి. కానీ మోడీ హయాంలో 2014- 22 మధ్యకాలంలో ఏకంగా 2,974 సోదా లు జరిగాయి. రూ.95,432.08 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్లు, 839 ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు నమోదైనట్లు గణాంకాలు చెబు తున్నాయి. సీబీఐ గత పదేళ్లలో టేకప్ చేసి న కేసుల్లో అధిక శాతం కొలిక్కిరాకపోవడం కూడా దర్యాప్తు సంస్థ ప్రతి ష్ఠను దెబ్బతీసింది. సీబీఐ డైరక్టర్, జాయింట్ డైరక్టర్ ఓ కేసు విషయం లో ఘర్షణ పడటం సీబీఐని మరిం త భ్రష్టు పట్టించింది. కోల్ స్కామ్, కామన్వెల్త్ స్కామ్ వంటి చాలా కేసు లు ఇంకా తేలలేదు.కేవలం కేసుల నమోదు సమయంలో సెన్సేషనే తప్ప.. ఫలితం మాత్రం వెలువడటం లేదు. సీబీఐకి చిత్తం వచ్చినట్టుగా దర్యాప్తు వేగవంతం చేయడం, ఇష్టం లేకపోతే కేసులు సాగదీయటం లాం టి ధోరణులు కూడా విమర్శలకు కారణమవుతున్నాయి. సీబీఐ కేసు లు నమోదు చేసినంత స్థాయిలో శిక్ష లు పడకపోడవం ఆ సంస్థ విశ్వసనీయతకు భంగం కలిగిస్తోంది. కేంద్రం లో అధికారంలో ఉన్నవారి ఆదేశాల మేరకు విచారణ చేసే తీరు కూడా సీబీఐకి తలవంపులు తెచ్చింది.లక్ష ల కోట్ల కుంభకోణం జరిగిపోయిం ది.. దేశ సంపద లూటీ చేశారనే సం చలన ఆరోపణలతో కేసులు నమో దు చేసే సీబీఐ, ఏళ్ల తరబడి విచారణ సాగదీసి.. కొండను తవ్వి ఎలు కను పడుతోంది. గతంలో సీబీఐ దర్యాపులంటే అవినీతిపరుల్లో భ యం ఉండేది. కానీ ఇప్పుడు సీబీఐని మేనేజ్ చేయడానికి చాలా పద్ధతులున్నాయన్న దుస్థితి వచ్చిం ది. సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు పారదర్శకంగా ఉండాలి. కానీ స్వ యం ప్రతి పత్తి గల సంస్థలపై అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూడ టం వాటికి చెడపేరు తెస్తున్నది. కేసులను దర్యాప్తు చేయడంలో సీబీ ఐ అవలంభిస్తున్న జాప్యం చేసే ధోరణిపై సర్వత్రా అనుమానాలు వినిపిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కాళేశ్వరం అవినీతి కేసు ను సీబీఐకి అప్పగించింది. ప్రాజెక్టు స్థలం మార్పు, నిర్మాణ వ్యయాన్ని ఏకంగా లక్ష కోట్లకుపైగా పెంచిన నేపథ్యంలో దీనిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటి పారుదల శాఖ మం త్రి హరీష్‌రావు ప్రధాన నిందితులుగా ఉన్నారు.వాస్తవానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కో ల్పోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టులోని బ రాజ్ కుంగుబాటే ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో 2028 అసెంబ్లీ ఎన్నికల లో పు కాళేశ్వరం అవినీతిపై దర్యాప్తు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. కానీ సీబీఐ దర్యాప్తులో జరిగే జాప్యం పరిశీలిస్తే అంత త్వరగా కాళేశ్వరం కేసు దర్యా ప్తు పూర్తి అవుతుందా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం జనరల్ కన్సెంట్‌ను ఎత్తేసి మరీ సీబీఐని రాష్ట్రంలోకి ఆహ్వానించి కాళేశ్వరం కేసు అప్పగించింది. ఈ క్రమంలో సీబీఐ కేసు దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయడంపై దృష్టి సారిస్తుందో, లేదో చూడాలి. అయి తే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై కమిషన్ వేసి విచారణ జరిపించింది.కేసును సీబీఐకి అప్పగించింది. దర్యాప్తు పూర్తిచేసి దోషులను బయటపెడితే కాంగ్రెస్‌కు రాజకీయంగా కలిసి వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు ఆ రకమైన అవకాశం ఇవ్వడానికి కేంద్రంలోని బీజేపీ సిద్ధంగా లేనిపక్షంలో సీబీఐ దర్యాప్తులో తప్పనిసరిగా జాప్యం జరుగుతుంది. ఈ క్రమంలో నిందితులుగా భావిస్తున్న వారు తప్పించుకునే అవకాశం ఉన్నది. దీంతో కాళేశ్వరం కేసులో సీబీఐ దర్యాప్తు తీరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# సామాజిక తెలంగాణ సాధ్యమా

**హైదరాబాద్, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**

తెలంగాణ రాజకీయాల్లో గత పాతికేళ్లలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కొన్ని రాజకీయ పరిణామాలు సరికొత్త శకానికి తెరలేపగా, మరికొన్ని టీ కప్పులో తుపాను మాదిరి సమసిపోయాయి. పాతికేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ పార్టీ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి సరికొత్త రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. అదే మాదిరిగా ఇప్పుడు ఆయన కుమార్తె కవిత, తండ్రి స్థాపించిన భారతీయ రాష్ట్ర సమితి నుంచి బయటకు వచ్చి, ఆయన మార్గంలోనే నడుస్తూ కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తారా అనే చర్చ మొదలైంది. కేసీఆర్ ప్రస్థానం ఉద్యమపరంగా, రాజకీయపరంగా ఒక చరిత్ర సృష్టించింది. అదే రీతిలో కల్వకుంట్ల కవిత ప్రస్థానం తెలంగాణ రాజకీయాల్లో ఎలా ఉండనుందనే చర్చ నడుస్తోంది. వీరిద్దరి రాజీనామాల పర్వానికి దారితీసిన పరిస్థితులపై ఈ కథనం విశ్లేషిస్తుంది.2001 వరకు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలుగుదేశం పార్టీలో ఒక సాధారణ నేతగా మాత్రమే గుర్తింపు పొందారు. అయితే తన రాజకీయ సామర్థ్యంతో మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ వంటి పదవులను అలంకరించారు. పార్టీలో తనకు తగిన గుర్తింపు లభించలేదన్న భావన, మంత్రి పదవి ఇవ్వలేదన్న ఆగ్రహంతోనే కేసీఆర్ టీడీపీ సభ్యత్వానికి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేశారని కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతారు. మరికొందరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పదవులను త్యాగం చేశారని అంటారు. ఏది ఏమైనప్పటికీ, టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి, 2001లో కేసీఆర్ తెలంగాణ సాధనే తన లక్ష్యమని ప్రకటిస్తూ తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. అప్పటి నుంచి ఆయన ఉద్యమ కార్యాచరణలో, ఎన్నికల రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తూ 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. ఆ తర్వాత 2014 నుంచి 2023 వరకు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించారు. ఇలా ఆనాడు కేసీఆర్ టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసిన తర్వాత తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చవి చూసినా తెలంగాణ రాజకీయాల్లో తనదైన చరిత్రను లిఖించుకున్నారు.అమెరికాలో ఉన్న కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత 2006లో తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెట్టారు. అదే ఏడాది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ అనే లక్ష్యంతో తెలంగాణ జాగృతి అనే సంస్థను స్థాపించారు. బతుకమ్మ పండుగను తెలంగాణ ఉద్యమంలో భాగంగా చేయడంలో ఆమె కృషి చేశారు. 2006 నుంచి తెలంగాణ వచ్చే వరకు అంటే 2014 వరకూ అనేక ఉద్యమ కార్యాచరణలలో ఆమె భాగస్వామిగా ఉన్నారు. 2014లో నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఉంటూనే ఇటీవలే పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు.పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం, పార్టీ లైన్‌కు భిన్నంగా తెలంగాణ జాగృతి పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం వంటివి ఆమె చేశారు. అయితే పార్టీ సీనియర్ లీడర్ హరీశ్ రావు, మరో కీలక నేత సంతోష్ రావు తనపై కుట్రలు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతికి వారే కారకులని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో పార్టీ అధ్యక్షుడు, తండ్రి అయిన కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఆమె తన పదవులకు రాజీనామా చేశారు. ఇక తన కార్యాచరణ తనది అని ఆమె మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.ఆనాడు కేసీఆర్ రాజీనామా వ్యవహారం, ఈనాడు కవిత రాజీనామా వ్యవహారం చూస్తే, ఇద్దరూ మరో కొత్త రాజకీయానికి తెరలేపేందుకే అన్న పోలిక స్పష్టంగా తెలుస్తోంది. ఆనాడు కేసీఆర్ టీడీపీలో అవమానాలు భరించలేక, పార్టీలో గుర్తింపు లభించకపోవడం, మంత్రి పదవిని ఇవ్వకపోవడం వంటి కారణాల వల్ల టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసినట్లు చెబుతారు. కవిత కూడా అదే రీతిలో పార్టీలో అంతర్గత సంక్షోభం, నాయకత్వంపై ఆగ్రహంతోను, తనకు సరైన గుర్తింపు ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నారన్న కారణాల వల్లే బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడం జరిగిందని తెలుస్తోంది.అయితే ఆనాడు కేసీఆర్‌కు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం అనే ఒక స్పష్టమైన లక్ష్యం ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన రాజీనామా నిర్ణయం తీసుకోవడం వల్ల కొత్త పార్టీ పెట్టి లక్ష్యాన్ని సాధించగలిగారు. కవిత తన భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టత ఇవ్వకపోయినా, 'సామాజిక తెలంగాణ' అనే లక్ష్యం పెట్టుకుని పని చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. తన తండ్రి మాదిరిగానే పార్టీని స్థాపించి, ఆ పార్టీ ద్వారా సామాజిక తెలంగాణ అంటే అన్ని వర్గాల వారికి సమాన వాటా అనే నినాదంతో ముఖ్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునేలా కార్యాచరణ ఉంటుందని తెలుస్తోంది. అయితే తండ్రి బాటలో నడిచి ఆమె సక్సెస్ అవుతారా, ప్రజలు కవిత రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా నిలుస్తారా లేదా అన్నది మాత్రం వేచి చూడాలి.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 6-9-2025

# ప్రజాసమస్యల పరిష్కారమే నా లక్ష్యం

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట సెప్టెంబర్ 5 (లక్ష్యం న్యూస్)::**
"ప్రజాసమస్యల పరిష్కారమే నా లక్ష్యం" అనే నినాదంతో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రజాసేవలో తన నిబద్ధతను మరోసారి నిరూపించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల సమస్యలను శ్రద్ధగా విని త్వరితగతిన పరిష్కారాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ఈ సమస్యలలో రోడ్ల మరమ్మతు, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, ఆరోగ్య సంబంధిత సేవలు, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి అనేక అంశాలు ఉన్నాయి. ప్రతి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు ఓపికగా విని, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నరసరావుపేట నియోజకవర్గ ప్రజల సమస్యలను తీర్చడమే నా ప్రథమ కర్తవ్యం. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించడానికి నేను, నా బృందం కట్టుబడి ఉన్నాం. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రతి ఒక్కరి గొంతును విని, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన నియోజకవర్గంలో ప్రజలతో నేరుగా సంబంధం పెట్టుకుని, వారి సమస్యలను స్వయంగా పరిశీలించడం, అధికారులతో సమన్వయం చేసుకుని త్వరిత పరిష్కారాలు అందించడంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ఎమ్మెల్యే చురుకైన వైఖరి, సమస్యల పట్ల సానుభూతి, త్వరిత స్పందనను మెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం, ప్రజాసేవలో డాక్టర్ చదలవాడ అరవింద బాబు యొక్క అంకితభావానికి, నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఆయన చూపిస్తున్న చొరవకు నిదర్శనంగా నిలిచింది. ఈ వేదిక ద్వారా నియోజకవర్గంలోని ప్రజలకు సమస్యల పరిష్కారంలో నూతన ఆశలు చిగురించాయి. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ, ప్రజలతో మరింత చేరువై, వారి సమస్యలను పరిష్కరించేందుకు డాక్టర్ అరవింద బాబు కట్టుబడి ఉన్నారని పార్టీ నాయకులు తెలిపారు.




# బుంగ సంజీవ్ మాదిగ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట సెప్టెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**
మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి వ్యవస్థాపక లు బుంగ సంజీవ్ మాదిగ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి గుంటూరు,పల్నాడు జిల్లాల అధ్యక్షులు చింతిరాల వీరయ్య మాదిగ అంనాతరం తూర్పు గోదావరి జిల్లా మండపేట టౌన్ సూర్య కన్వెన్షన్ హాల్లో జరిగిన సంజీవ్ మాదిగ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నరూ అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ శ్యామ్ మరియు మండపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే చౌదరి,మరియు అమలాపురం ఎంపీ జి హరీష బాలయోగి, తెలుగుదేశం పార్టీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్లు ఆశ మరియు 13 జిల్లాల ఉమ్మడి అధ్యక్షులు హాజరవుతూ జరిగినది దానిలో భాగంగా ఎమ్మార్పీఎస్ఎస్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు కూచిపూడి రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు కొండే పోగు రమణారావు, ఎమ్మార్పీఎస్ఎస్ ఉమ్మడి గుంటూరు పల్నాడు జిల్లాల కార్యకర్తలు హాజరవడం జరిగింది అని అన్నారు.





# నరసరావుపేట లో అన్న క్యాంటీన్‌లను ఎమ్మెల్యే అరవింద బాబు ఆకస్మిక తనిఖీ

**నరసరావుపేట సెప్టెంబర్ 5 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేటలోని అన్న క్యాంటీన్‌ను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న ఈ క్యాంటీన్‌లో పేదల ఆకలి తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించారు తనిఖీ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు క్యాంటీన్ నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు అలాగే టిఫిన్ మరియు భోజనం కోసం వచ్చే ప్రజలతో సిబ్బంది మర్యాదగా గౌరవంగా మాట్లాడాలని సూచించారు ఒకవేళ ఎవరైనా దురుసుగా లేదా అసభ్య పదజాలంతో మాట్లాడితే, తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని క్యాంటీన్ నిర్వాహకులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్ కార్యక్రమం పేదలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో రూపొందించబడిందని, ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ చొరవ పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, అయితే నాణ్యత మరియు సేవల్లో ఎలాంటి లోపం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక తనిఖీ ద్వారా అన్న క్యాంటీన్ సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు పడ్డాయి. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, పేదలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.




# రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి, రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళ పంపిణీ

## 130 మంది బాలికలకు అందజేసిన రోటరీ ప్రతినిధులు

**మంగళగిరి సెప్టెంబర్ 05 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
తాడేపల్లి పట్టణ రూరల్ గ్రామాలకు చెందిన పలు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు 130 మంది బాలికలకు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి,రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ సంయుక్త సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు శెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు.స్థానిక ఉండవల్లి దేవుడు మాన్యం ప్రక్కన ఉన్న సివిఆర్ కళ్యాణ మండపంలో రోటరీ ప్రతినిధుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ గవర్నర్ (3150) డాక్టర్ ఎస్ వి రామ్ ప్రసాద్ పాల్గొని సైకిళ్ళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ప్రాముఖ్యతపై బాలికలకు అవగాహన కల్పించారు.పేద విద్యార్థులు స్కూళ్లకు వెళ్లడానికి ఇబ్బందిపడకూడదనే ఉద్దేశ్యంతో సైకిళ్లను పంపిణీ చేశామని అన్నారు.ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువు కొనసాగించాలన్నారు.రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షులు శెట్టి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సమయానికి స్కూలుకు వెళ్లడానికి సైకిల్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే చిన్నప్పటి నుంచి బాగా చదువుకోవాలని అన్నారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర పూర్ణ చంద్రరావు, బిజిఆర్ మైనింగ్ లిమిటెడ్ డైరెక్టర్ విసిరెడ్డి బాల కోటిరెడ్డి,పిడిజి లు తాళ్ల రాజ శేఖర్ రెడ్డి, రవి వడ్లమాని,రొటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షులు పంగలూరి కళ్యాణ్,సెక్రటరీ విసిరెడ్డి లక్ష్మి, సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ చక్రవర్తి రెడ్డి,రోటరీ క్లబ్ అఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజ శేఖర్, రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి కార్యదర్శి జెట్టి శ్రావణి, కోశాధికారి కావూరి వెంకట నగేష్,ప్రాజెక్ట్ చైర్మన్ మున్నంగి వివేకానంద రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ రావూరి రమేష్ బాబు,సుకుమార్ రెడ్డి, గోపు నాగ రాజేష్, కాట్రాగడ్డ శివన్నారాయ, జొన్న రాజేష్, చంద్ర ఓబులా రెడ్డి,తో పాటు సుమారుగా 40 మంది సభ్యులు పాల్గొన్నారు.












# శబాష్.. చంద్ర నీ పనితీరు బాగుంది

- పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్ ను అభినందించిన సజ్జల. రామకృష్ణరెడ్డి
- తాడేపల్లి వైసీపీ కేంద్రకార్యాలయంలో సజ్జలతో భేటీ అయినా పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్



**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)**
తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల. రామకృష్ణరెడ్డితో శనివారం పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సజ్జల పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్ ను ప్రత్యేకంగా అభినందించారు. పల్నాడు జిల్లాలో ఎస్సి విభాగానికి సంబంధించి పార్టీ కమిటీలు త్వరగతిన పూర్తి చేసారని చంద్ర నీ పని తీరు బాగుందంటూ సజ్జల కొనియాడారు అనంతరం మాచర్ల నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి సజ్జల కొమ్ము. చంద్రశేఖర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి మురికిపూడి. నాగమోషే కూడా పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు డిమాండ్ చేసిన ఎస్ ఐ (రక్షకభటుడు)



**గుంటూరు సెప్టెంబర్ 5 లక్ష్యం ప్రతినిది**
గుంటూరు అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అమరావతి రోడ్డు లో కల భారత్ పేట ఒకటో లైన్ లో గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్న రాజకుమార్, తన స్థలంలో అపార్ట్మెంట్ కట్టుకొనుటకు డబ్బులు అవసరం అయ్యి హిందూ కాలేజీలో పనిచేస్తున్నటువంటి కాలీషా వలి దగ్గర ఐదు లక్షల రూపాయలు వడ్డీకి తీసుకొని తన యొక్క అపార్ట్మెంట్లో ఫ్లాట్ అని తనఖా రిజిస్ట్రేషన్ చేశారు. డబ్బులు సర్దుబాటు అయిన తర్వాత రాజకుమార్ కొడుకు, కాలేశావలి ను కలిసి ఫ్లాట్ యొక్క కాగితాలు తీసుకురండి , మీ డబ్బులు మీకు ఇచ్చేస్తాము అని అడగగా, పన్నాగంతో ఆ ఫ్లాట్లో అద్దెకు నివసిస్తున్న మహిళ తో కుమ్మక్కు అయ్యి, తిరిగి రాజకుమార్ పై ఫిర్యాదు చేశారు. కలేషా వలి యొక్క ప్రవర్తన గమనించిన రాజకుమార్ కోర్టును ఆశ్రయించి, ఇంజక్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం అక్టోబర్ 8వ తేదీ 2025 వరకు దాని జోలి వెళ్లదు అని ఆర్డర్ జారీ చేశారు. కానీ కోర్టు నిబంధనలు ఉల్లంఘించి అరండల్ పేట పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్సై నరసింహారావు విచారణ నిమిత్తం అపార్ట్మెంట్ దగ్గరకు వెళ్లి రాజకుమారుని లక్ష రూపాయలు డిమాండ్ చేసినట్లు బాధితుడు వాపోయారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ను సన్మానించిన జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు.




**గుంటూరు సెప్టెంబర్ 5(లక్ష్యం న్యూస్)::**
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బుచ్చి రాంప్రసాద్,అఖిల భారత బ్రాహ్మణ సంఘం నాయకులు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, నీ మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నందు కలవడం జరిగింది. అఖిల భారత బ్రాహ్మణ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ పుల్లాబట్ల ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రచార కమిటీ సభ్యులు శ్రీ శిఖా బాలకోటేశ్వరరావు , గుంటూరు నగర ఉపాధ్యక్షులు శ్రీ కొండూరు కిషోర్ కుమార్ గారు, జనసేన పార్టీ గుంటూరు నగర కార్యదర్శి బొడ్డుపల్లి రాధాకృష్ణ, అఖిల భారత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇద్వాన్ ఇంద్రకాంటి ప్రసాద్ శర్మ నార్త్ జోన్ కోఆర్డినేటర్ శ్రీ నాగార్జున శాస్త్రి , హనుమాన్ శాస్త్రి , చింతలపాటి రవితేజ గ, రాధాకృష్ణ , కృష్ణ శాస్త్రి వెంకట సుబ్బరాయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్లపై పంజా విసిరిన ఎస్ ఐ టి శివరామకృష్ణ



**యద్లపాడు సెప్టెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**
మండల పరిధిలోని సంఘం గోపాలపురం గ్రామం వద్ద లే ఔట్ లో కోత ముక్క నిర్వహిస్తున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ టి శివరామకృష్ణ మాట్లాడుతూఈ దాడిలో 6 మందిని పట్టుకొని వారి నుండి రూ. 7,540/- నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. కేసు కు సంబంధించి దర్యాప్తు జరుగుతుందని ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఇలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తుంటే పోలీసు వారికి తెలియజేయాలని ఎస్ఐ టి శివరామకృష్ణ అన్నారు. ఈ దాడిలో చేసిన సిబ్బంది పాల్గొన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న ఎస్ ఐ టి శివరామకృష్ణ కు ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై వైభవంగా భూవరాహ స్వామి వ్రత కార్యక్రమంలి

**తాడేపల్లి,లక్ష్మి న్యూస్ 05/09/2025**
150 జంటలతో భూవరాహ స్వామి వ్రత కార్యక్రమం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై శుక్రవారం భూవరాహ స్వామి వ్రత కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.చిన్న జీయర్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో..ఆయన మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం, ఋణ విమోచనం, జ్ఞానాభివృద్ధి, సంకల్ప సిద్ధి కొరకు భూవరాహ స్వామిని కొలుస్తూ, 150 మంది జంటలతో వ్రత పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.అనంతరం అందరికి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసచార్యులు, అనంత స్వామి,వేద విద్యార్థులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# వైద్యులేని సమాజం ప్రాణం కోల్పోతుంది...

## ఉపాధ్యాయుడు లేని సమాజం జ్ఞానాన్ని కోల్పోతుంది.... రామిరెడ్డి

**గుంటూరు సెప్టెంబర్ 5 లక్ష్యం ప్రతినిది..**

గుంటూరులోని స్థానిక కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి మాట్లాడుతూ..అక్షరాలు దిద్దిస్తున్నప్పుడు తెలియలేదు, నా జీవితాన్ని మలుపు తిప్పుతారని,కోపగించుకున్నపుడు తెలియలేదు, నాపై బాధ్యతను పెంచుతున్నారని, చేతిమీద కొట్టినప్పుడు తెలియలేదు, నా చేతికి పదును పెడుతున్నారని, ప్రశ్నలడిగినప్పుడు తెలియలేదు, ఈ ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారని,, పరీక్ష పెడుతున్నప్పుడు తెలియలేదు, నా ఆత్మవిశ్వాసాన్ని పరీక్షిస్తున్నారని,మార్కులిస్తున్నప్పుడు తెలియలేదు, నాలో సామర్థ్యాన్ని నింపుతున్నారని,ఈ క్షణం తెలుస్తుంది.నాలో ఒక విశాల ప్రపంచాన్ని సృష్టిస్తున్నారని, నన్ను ఒక మహా శక్తిగా మలిచారని... ఆయనే మన ఆది "గురువు". గురువు అంటే.... గుఅజ్ఞానం రు ంమాపడం అజ్ఞానాంధకారాన్ని పారద్రోలి విజ్ఞానజ్యోతిని వెలిగించే ఆత్మజ్ఞాని, చీకట్లని చీల్చుకొచ్చే వెలుగు కిరణమే ,"గురువు" వైద్యుడులేని సమాజం 'ప్రాణం' కోల్పోతుంది. ఉపాధ్యాయుడు లేని సమాజం 'జ్ఞానం' కోల్పోతుంది. డబ్బుతో కొనలేనివి 'ప్రాణం' మరియు 'జ్ఞానం'




**గురువు... అంటే..**

"గురుబ్రహ్మ గురువిష్ణుః
గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః "

ఈ ప్రపంచానికి ఉపాధ్యాయుడు గురువే కావచ్చు, కానీ విద్యార్థులకు మాత్రం"కథానాయకుడు". ఎందుకంటే"బడి, బాధ్యత, భవిష్యత్తుని"విద్యార్థులకు పరిచయం చేసేది గురువు మాత్రమే. ధైర్యం గురువు, దైవం గురువు,,ానం గురువు, సమగ్ర గ్రంథం గురువు. అని అన్నారు.

**పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మాధురి మాట్లాడుతూ....**

విద్యార్థులకు సంస్కారాన్ని రంగరించి, వ్యక్తిత్వాన్ని నిర్మించి, విద్యను బోధించి, సామాజిక స్పృహ కలిగించి, విజ్ఞానాన్ని పెంపొందించి, పౌరులను తీర్చి దిద్ది, దేశభక్తిని నిలువెల్లా నింపి, భావి భారత పౌరులుగా విశ్వగురు పీఠంపై నిలిపే గురుతర బాధ్యత గురువుదే. ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు వున్నప్పటికీ వారందరిని తయారుచేసేది ఉపాధ్యాయుడే. బ్లాక్ అండ్ వైట్ అనే రెండు రంగులతో విద్యార్థుల జీవితాలను కలర్ఫుల్ గా మార్చేది గురువే.టీచర్, ప్రొఫెసర్, లెక్చరర్, సార్, మాస్టర్, కోచ్, ట్రైనర్, పండిట్... ఎలా పిలిచినా, విషయాన్ని నేర్పించే వారు అందరూ గురువులే. డాక్టర్, రైటర్, ఇంజనీర్, సైంటిస్ట్, యాక్టర్, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, మరెన్నో ఉన్నత పదవులను అలంకరించిన వారందరూ ఒకప్పుడు గురువు వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులే అని అన్నారు..

**ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైన లెక్కల మాస్టారు రాజశేఖర్ మాట్లాడుతూ...**

ప్రతీ విద్యార్థిని రేపటి పౌరులుగా, వృత్తిలో రాణించే విధంగా విద్యార్దుల్లో వున్న భయాన్ని పోగొట్టి,ఆత్మవిశ్వాసాన్ని నింపి,,ానానే కాదు, నైతిక విలువలు, ధైర్యాన్ని, స్థైర్యాన్ని నింపి, క్రమశిక్షణ కల్గిన బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దే ఔన్నత్యం ఒక్క గురువుకు మాత్రమే ఉంది.

తరగతి గదిలో తలరాతలు మార్చేది గురువు, విశ్వానికి విజ్ఞానాన్ని అందించేది ఆది గురువు, తల్లితండ్రుల తర్వాత స్థానం గురువుదే. విద్యార్థుల జీవితానికి దశా, దిశా నిర్దేశం చేసి, వారిపై వారికి నమ్మకాన్ని కలిగించి, భవిష్యతు మార్గానికి బంగారుబాట వేసే "గురువు"కి మనం ఎన్ని జన్మ లెత్తినా వారి ఋణం తీర్చుకో లేనిది.తల్లితండ్రులు జన్మనిస్తే,జీవితసాకారానికి మరుజన్మనిచ్చేది గురువు. గురువు లేని జీవితాన్ని మనం ఊహించ గలమా? అలాంటి గురువును పూజించుకొనే అదృష్టము మనకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన "గురుపూజ మహోత్సవం"గా ఘనంగా జరుపు కుంటాం....

**సెప్టెంబర్ 5వ తేదీన మాత్రమే "ఉపాధ్యాయ దినోత్సవం"ఎందుకు జరుపు కోవాలి?**

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1946 లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ కు సభ్యులుగా 1949లో భారత దేశం లో ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కి అధ్యక్షుడు,1952-62 వరకు భారత ఉపరాష్ట్రపతి గా,1962-67వరకు భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి పుట్టిన రోజు వేడుకలు అంగ రంగ వైభవంగా జరుగుతున్న సందర్భంలో ఆయన స్వతహాగా ఉపాధ్యాయ వృత్తినుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన వ్యక్తిగా, తోటి ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్, ప్రభుత్వ అధికార యంత్రాగం అందరూ కదిలివచ్చి ఆయనకు గ్రాండ్ గా పుట్టిన రోజు వేడుకలు జరుప నిశ్చయించగా అది తెలిసిన సర్వేపల్లి రాధా కృష్ణగారు "నా పుట్టిన రోజు వేడుకలు జరపడానికి తరలి వచ్చిన మిత్రులకు,శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు అందరికీ




నా హృదయపూర్వక ధన్యవాదాలు. నేను మీ అందరిలో ఒకడిని. ఉపాధ్యాయుడును. ఒక సాధారణ ఉపాధ్యాయ వృత్తినుండి వచ్చి అంచలంచెలుగా రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మీలో ఒకడిని. నా ఈ స్థితికి మీ అందరి ప్రోద్బలం, ప్రోత్సాహం ఎంతో ఉంది. నేను ఉపాధ్యాడునే కనుక ఇక నుండి నా ఈ పుట్టినరోజునే "ఉపాధ్యాయ దినోత్సవం"గా నిర్వహిస్తే నేను ఎంతో గర్విస్తాను" అని తనకు ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న అంకిత భావాన్ని,ప్రేమను చాటుకున్నారు. అప్పటినుండి ఆయన పుట్టిన రోజును భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందుకే అంటారు..... "తరగతి గది, పుస్తకం, పెన్ను,ఉపాధ్యాయుడు"ఉంటే భారతదేశం రూపు రేఖలు మార్చవచ్చు . అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్షించాయి..

## గురుపూజోత్సవం సందర్భంగాగురువులను సన్మానించిన బిజెపి నాయకులు....



**చిలకలూరిపేట సెప్టెంబర్ 5 (లక్ష్యంన్యూస్)**

గురుపూజోత్సవం సందర్భంగా బిజెపి నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో రూరల్ మండల పరిధిలోని కోమటినేని వారి పాలెం గ్రామంలోని లక్ష్మీకామేశ్వరి అమ్మవారిని దర్శనం చేసుకుని, అనంతరం గురువులైన షేక్ నజీ మున్నీసా బేగం,కోమిటినేని శంకర్రావుని ఘనంగా సన్మానించరు.వారి అనుభవాలను తెలియజేస్తూ వారిఆశీస్సులు అందజేశారని అన్నారు.ఈ గురుపూజోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, రూరల్ మండల మాజీ అధ్యక్షులు గోరంట్ల పిచ్చయ్య, పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు అలా శివకోటి రెడ్డి, కిసాన్ మోర్చా మండల మాజీ అధ్యక్షులు చే రెడ్డి భాస్కర్ రెడ్డి, లాయర్ తోట మురళి, షేక్ నజీర్, కోమిటినేని లక్ష్మీనారాయణ, కోమిటినేని మూర్తి, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని గురువుల ఆశీస్సులు తీసుకున్నామని తెలియజేశారు.

## ప్రేమ, కరుణ, ధార్మిక చింతనే "మిలాద్ ఉన్ నబి" పర్వదినానికి నిర్వచనం

**గిద్దలూరు సెప్టెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**

పండ్లు, బ్రెడ్లు పంపిణి చేసిన టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్ గిద్దలూరు పట్టణంలో మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు, టీడీపీ నాయకులు శ్రీ ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి గారు, పట్టణ మైనార్టీ నాయకులతో కలిసి వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. ఇస్లాం ధర్మ పరిరక్షణ కోసం అల్లా నియమించిన చివరి ప్రవక్త "మహమ్మద్ " జన్మదినం సందర్భంగా ఆ దివ్యచరితుడు బోధించిన ప్రేమ, ధాత్రుత్వం, కరుణ, ధార్మిక చింతన, సమైక్యత భావనతో శాంతియుత సమాజం పునరంకితం



అవుదామని నియోజకవర్గ ప్రజలందరికి " మిలాద్ ఉన్ నబి " శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, 18వ వార్డు కౌన్సిలర్ షేక్ షేక్షావలి, దూదేకుల నాయబ్ రసూల్, మరియు పట్టణ కౌన్సిలర్లు బిల్లా రమేష్, లోక్కు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జనసేన లో చేరిన కాంగ్రెస్ నాయకులు




**గుంటూరు సెప్టెంబర్ 5(లక్ష్యం న్యూస్)::**

54 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కండేపల్లి రాము జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఈ రోజు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు శిఖా బాలకోటేశ్వర రావు, చట్టాల త్రినాధ్ , నగర ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్ కుమార్, నగర కార్యదర్శి జినగం మల్లేశ్వరి, అందే వెంకటేశ్వరావు, బొడ్డుపల్లి రాధాకృష్ణ మరియు 55వ డివిజన్ ప్రెసిడెంట్ కొడిదేటి కిషోర్ గారు, 54వ డివిజన్ జనసేన పార్టీ నాయకులు ఎడ్ల రాము చంద్రశేఖర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఐటీ, & కమ్యూనికేషన్ విద్యాశాఖమాత్యులు శ్రీ నారా లోకేష్

**తాడేపల్లి, లక్ష్యం న్యూస్ 05/09/2025**

ధన్యవాదములు తెలుపుకున్న ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం తాడేపల్లి 13వ సచివాలయం, 17వ వార్డు రజక ధోబి కానా స్థలంలో అమరజీవి చిట్యాల ఐలమ్మ రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజా వినియోగంలో తీసుకురావడానికి అవసరమైన 77 లక్షల నిధులను మంజూరు చేసిన స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా రజిక కమిటీ నుండి ధన్యవాదములు తెలుపుకున్నారు

అమరజీవి చిట్యాల ఐలమ్మ రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణమునకు అప్పటి ప్రభుత్వం 2020 జూలై ఒకటో తారీఖున శంకుస్థాపన చేసి కోటి 20 లక్షల నిధులతో గతంలో నిర్మాణ పనులను ప్రారంభించి ఫౌండేషన్ పిల్లర్ల పై స్లాబు మాత్రమే చేపట్టి మూడు సంవత్సరాల కాలం నిర్మాణ పనులను చేపట్టకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వలన కమ్యూనిటీ హాల్ అసంపూర్తి నిర్మాణం గా నేటి వరకు కొనసాగడం విచారకరమని 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా శ్రీ నారా లోకేష్ గారిని కమ్యూనిటీ హాల్ నిర్మాణ విషయం తెలియజేయగా వారు నిర్మాణ పనులను పూర్తి చేయుటకు హామీ ఇచ్చిరు. తదుపరి టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినాక ప్రజా దర్బారులో స్థానిక శాసనసభ్యులు లోకేష్ గారిని కలిసి కమ్యూనిటీ హాల్ పునర నిర్మాణానికి అర్జీని అందించగా



ఆయన స్పందించి నేడు 77 లక్షల సి ఎస్ ఆర్ నిధులను మంజూరు చేయించడం జరిగింది. రజకులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయుటకు కృషిచేసిన మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు కీ ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ద్వారా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఈరోజు పూజా కార్యక్రమం ద్వారా పునః నిర్మాణ పనులు ప్రారంభించిన తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు గారు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ పునః నిర్మాణ



పనులను చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో కూడిన విధంగా నిర్మాణ పనులను అతి త్వరగా పూర్తిచేసి కమ్యూనిటీ హాల్ ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బిసి సామాజిక తరగతి సంబంధించిన కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం అభివృద్ధి పనులు తోపాటు వివిధ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తూ అభివృద్ధి & సంక్షేమం దృక్పథంతో పనిచేస్తుందని వారు పేర్కొన్నారు.

## ప్రతిభ హై స్కూల్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సౌమ్య

రక్తదాతల్ని అభినందించిన ఎమ్మెల్యే రక్తదానం ప్రాణదానంతో సమానం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ హీరోనే, నందిగామ పట్టణం ప్రతిభ హైస్కూల్లో రక్తదాన శిబిరాన్ని నందిగామ స్థానిక ఎమ్మెల్యే సౌమ్య ఉదయం ప్రారంభించారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం, యువత రక్తదానంలో ముందుండాలని, రక్తదానం చేయడం వల్ల మరో




ఒక్కరికి జీవితాన్ని ఇచ్చిన వారవుతామని అన్నారు అనంతరం ప్రతిభ హై స్కూల్ యాజమాన్యం షేర్ అలీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే మీలాద్ ఉన్ నబి మొహమ్మద్ ప్రవక్త జన్మించిన రోజున పురస్కరించుకొని నాలుగవసారి కార్యక్రమాన్ని నిర్వహించామని మీరు ఇచ్చే రక్తం వేరే ఒకరి జీవితం ఒకరికి దానం మరొకరి ప్రాణం అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రక్త దాతలు,కూటమి నేతలు, స్కూల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గంగిరెడ్డి రంగారావు( మాస్టారు)

### రంగారావు మాస్టారు అంకుటిత దీక్షకు నిదర్శనం

కంచికచర్ల పరిసర ప్రాంతాల్లో విద్యారంగానికి రంగారావు మాస్టారు చేసిన సేవలు నిరుపమానమైనవని కంచికచర్ల ప్రెస్ క్లబ్ సభ్యులు పలువురు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కంచికచర్ల మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు మాస్టార్ ని కంచికచర్ల ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. తన శిష్యుల ఎదుగుదలనే తన ఎదుగుదలగా భావించే ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడని, ఉపాధ్యాయులు సమాజానికి దిశా నిర్దేశకులన్నారు. తన 35 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో గంగిరెడ్డి రంగారావు మాస్టారు ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని, ఎందరో దేశ దేశాల్లో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడటం రంగారావు మాస్టారు అంకుటిత దీక్షకు నిదర్శనం అన్నారు. ఎందరో పేద విద్యార్థులను సైతం ఆదరించి వారికి ఉన్నత విద్య అందించి, వారి పురోగతికి తోడ్పడటం రంగారావు మాస్టారి గొప్పతనం అన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నేటికీ సమాజంలో ఆయనకి ప్రత్యేక గౌరవం అభిమానం ఉన్నాయని, రంగారావు మాస్టారు చూపిన మార్గం ఎందరి



జీవితాలకో పునాది అయింది అన్నారు. రంగా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రంగారావు మాస్టారుని సన్మానించుకోవటం అభినందనీయమన్నారు. కంచికచర్ల ప్రెస్ క్లబ్ సభ్యులు నన్నపనేని వెంకట దుర్గారావు, చాపా సత్యనారాయణ, గంపా మాధవరావు, బచ్చు వెంకటేశ్వరరావు, లంకోజి నాగమల్లేశ్వరరావు, పగడాల రాధాకృష్ణ, తోట క్రాంతి, మట్టిపల్లి బాలకృష్ణ, కొండవీటి రాధా కృష్ణ, కందిమళ్ళ భవాని, బొక్కా రవికుమార్, సుమన్ దేవ్, జల్లా హనుమంతురావు, బొక్కా నాగేశ్వర రావు, కట్టా తిరుపతి రావు, బొక్కా శ్రీకాంత్, అనుముల రంగారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రవక్త బోధనలు ఆచరణీయం

- కరుణ, ప్రేమతత్వం కలిగి ఉండాలి
- మిలాన్ నబీ పండుగ ర్యాలీలో పాల్గొన్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- భారీ సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు

**గుంటూరు సెప్టెంబర్ 5 లక్ష్యం ప్రతినిధి..**

మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మిలాన్ నబీ పండుగ సందర్భంగా శుక్రవారం గుంటూరు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వందల సంఖ్యలో ముస్లిం సోదరులతోపాటు ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలతో కలిసి ఇస్లామిక్ ప్రవచనాలు పలికారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ శాంతి, కరుణ, ప్రేమతత్వాన్ని మిలాన్ నబీ బోధించారని తెలిపారు. నబీ బోధనలు ఆచరించడం ద్వారా మహోన్నత జీవితాన్ని పొందవచ్చని చెప్పారు. సమాజంలో తోటి వ్యక్తుల పట్ల కరుణ కలిగి ఉండాలన్నారు. మన సంపాదనలో పేద వారికి తోచినంత సాయమందించాలని, ఇది దేవునికి ప్రియమైన కార్యమని వివరించారు. ఏ సమయంలోనైనా సత్యవాక్యమే మనల్ని కాపాడుతుందని, దీనికి పిల్లలకు చిన్నవయసు నుంచే బోధించాలని సూచించారు. శత్రువులను సైతం క్షమించే గుణాన్ని కలిగి ఉన్నప్పుడే శాంతి స్థాపన సాధ్యమని, ఈ విషయాన్ని అందరూ ఆచరించాలని చెప్పారు.

# తెలుగుదేశం పార్టీ పట్టణ ఐ టీడీపీ విభాగం కార్యవర్గ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**చిలకలూరిపేట సెప్టెంబర్ 5(లక్ష్యంన్యూస్)**
తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ పట్టణ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా పట్టణ ఐ టీడీపీ కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చిలకలూరిపేట పట్టణ ఐ టీడీపీ విభాగ కమిటీ అధ్యక్షులుగా అమరా మణి కుమార్ , ప్రధాన కార్యదర్శిగా బెంగుళూరి హనుమాన్ సింగ్ లను ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి ,శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, పటాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, మురుకొండ మల్లి బాబు, పిల్లి కోటేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ మండలం ఐతవరం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ చైర్మన్‌గా మద్దుకూరి రామారావు ప్రమాణ స్వీకారం.



నందిగామ మండలం, ఐతవరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ చైర్మన్‌గా మద్దుకూరి రామారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై, కొత్త చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు , మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ , మరియు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. మద్దుకూరి రామారావు ని అభినందిస్తూ, సహకార సంఘం ద్వారా గ్రామ రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని విప్ తంగిరాల సౌమ్య సూచించారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి (మహమ్మద్ ప్రవక్త జన్మదిన) వేడుకలు.



**ఎన్టీఆర్ జిల్లా / నందిగామ టౌన్ :**
నందిగామ పట్టణం లో ముస్లిం సోదరులు పవిత్ర మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను (జస్నే -ఈద్- మీలాద్ - ఉన్ -నభి) భక్తి,శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు పట్టణంలో ర్యాలీగా నిర్వహించి, ప్రవక్త వారి బోధనలను ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకుల తో కలసి ముస్లిం సోదరులకు మీలాద్ ఉన్ నభి శుభాకాంక్షలు తెలియజేసారు.

## కొల్లి శారద హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ యధావిధిగా కొనసాగుతుందని



గుంటూరు నగరంలో నగరపాలక సంస్థ కొల్లి శారద హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ యధావిధిగా కొనసాగుతుందని, రైతులు కేవలం ఈ మార్కెట్ లోనే కూరగాయల క్రయ, విక్రయాలు చేసుకోవాలని, నగరంలో అనుమతి లేని ప్రాంతాల్లో విక్రయించిన ఎడ్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో జాతీయ రహదారి సర్వీస్ రోడ్లలో, అన్నపూర్ణ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అనుమతి లేకుండా రాత్రి వేళలలో హెూల్ సేల్ కూరగాయల విక్రయాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందాయన్నారు. అనుమతి లేని హెూల్ సేల్ కూరగాయల క్రయ విక్రయాలు చట్టప్రకారం నిషేదమని, రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఇప్పటికే జిల్లా పోలీస్ అధికారులకు, జాతీయ రహదారి నిర్వహణ, మార్కెటింగ్ శాఖ అధికారుల దృష్టికి ఫిర్యాదులను తీసుకెళ్లామన్నారు. రైతులను హెూల్ సేల్ మార్కెట్ అంశంపై గందరగోళ ప్రకటనలు చేస్తున్న దళారులపై నగరపాలక సంస్థ వైపు నుండి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.
మహేష్ జిఎంసి ఎంఎల్ఓ

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి ని సన్మానించిన ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట సెప్టెంబర్ 5(లక్ష్యంన్యూస్)**
ఆంధ్రప్రదేశ్ కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాదెండ్ల బ్రహ్మం చౌదరి శుక్రవారం మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బ్రహ్మం చౌదరి ని దుస్సాలువతో సత్కరించి నఅనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ కష్టపడిన వ్యక్తులకి పార్టీ సముచిత స్థానాన్ని కల్పిస్తుంది అనడానికి నిదర్శనం బ్రహ్మం చౌదరి అని పార్టీ అనుబంధ సంఘం టిఎన్ఎస్ఎఫ్ కి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి, తెలుగుదేశం పార్టీ యువసారధి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో కీలక పాత్ర పోషించిన బ్రహ్మం చౌదరిని కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించడం సంతోషదాయకమని అన్నారు,

## ఖైరతాబాద్ బడా గణేశుడిని దర్శించుకున్న నీలం మధు ముదిరాజ్



**పటాన్చెరువు సెప్టెంబర్ 05 ( లక్ష్యం ప్రతినిధి )**
..ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలులి..ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీలి..ఖైరతాబాద్ విఘ్నేశ్వరుడు భక్తుల సర్వ విఘ్నాలను తొలగించి సుఖసంతోషాలు ప్రసాదించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఖైరతాబాద్ లోని బడా గణేశుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వినాయకుడిగా ప్రసిద్ధి చెంది, భక్తుల కోరికలు తీర్చే గణపతిగా వినాయక నవరాత్రులలో లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకుంటారని తెలిపారు. విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు నీలం మధును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు వీణ మాధురి, గంగాధర్ యాదవ్,నిశాంత్, మొగల్, సందీప్, రాజు,అజయ్, చిన్న, ఖైరతాబాద్ యూత్ సభ్యులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# గురువు లేని విద్య, ఆలోచన లేని పరిపాలన నిష్ప్రయోజనం : ప్రత్తిపాటి.

- అవినీతి..అహంకారం.. అంతులేని ధనవ్యామోహంతో జగన్ రాష్ట్రాన్ని దివాళా తీయించాడు. : ప్రత్తిపాటి
- కన్నతల్లిని, గురువుల్ని గౌరవించని వ్యక్తి ఎంత ఉన్నతస్థానంలో ఉన్నా..అతని విలువ సున్నాయే : ప్రత్తిపాటి.
- నీతి..నిబద్ధత.. దూరదృష్టి.. ప్రజాభిమానమున్న నాయకుడు కనుకే చంద్రబాబు సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో రాణిస్తున్నారు : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట సెప్టెంబర్ 5(లక్ష్యంన్యూస్)**
గురువులేని విద్య ఎలా నిరర్థకం అవుతుందో.. ఆలోచన.. అవగాహన లేని నాయకుడి పాలన కూడా అంతే నిష్ప్రయోజనం అవుతుందని, అటువంటి పాలనలో ప్రజలకు కష్టాలే మిగులుతాయని, అందుకు మంచి ఉదాహరణ జగన్ ఐదేళ్ల పరిపాలనే అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం నాదెండ్ల మండలం గణపవరంలో శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం 13వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాలధారులకోసం ఏర్పాటుచేసిన అన్నసంతర్పణను ప్రత్తిపాటి ప్రారంభించారు. స్వయంగా అయ్యప్పస్వాములకు ప్రసాదవితరణ చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి..నిర్వహణపై కమిటీ వారితో మాట్లాడి, విలేకరులతో మాట్లాడారు.

### అవినీతి.. అహంకారం.. అంతులేని ధనాశతో జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని దివాళా తీయించాడు

వినయ విధేయతలు... భయభక్తులు..క్రమశిక్షణతో పెరిగే పిల్లలు మంచి నడవడికతో జీవితంలో రాణిస్తారని, అందుకు భిన్నంగా ఉండేవారు విద్యార్థిదశలోనే గాడితప్పి, అన్నివిధాల నష్టపోతారని ప్రత్తిపాటి చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులందరినీ సమానంగా చూసినట్టే , నిబద్ధత కల నిజమైన నాయకుడు తన ప్రజలకు సరిసమానంగా న్యాయం చేస్తాడని, వారి సంతోషం తనదిగా భావిస్తాడని ప్రత్తిపాటి తెలిపారు. తన అవినీతి.. అహంకారం.. ఆశ్రిత పక్షపాతం.. అంతులేని ధన వ్యామోహంతో ఐదేళ్లలోనే జగన్ రాష్ట్రాన్ని దివాళా తీయించి, ప్రజల్ని రోడ్లపాలు చేశాడన్నారు. తమ గురించి సరైన ఆలోచన.. రాష్ట్రం గురించి ఏమాత్రం అవగాహన లేని నాయకుడని గ్రహించాకే ప్రజలు జగన్ ను 11 స్థానాలకు పరిమితం చేశారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కన్నతల్లిని,





విద్యనేర్పిన గురువు ని గౌరవించలేని వారు ఎంత ఉన్నతస్థానంలో ఉన్నా వారి విలువ సున్నాయేనన్నారు. నీతి.. నిబద్ధత.. దూరదృష్టి.. ఆశావహ దృక్పథం ఉన్న నాయకుడు కనుకే చంద్రబాబు 15 నెలల్లోనే పరిపాలనలో తనదైన ముద్రవేశారని ప్రత్తిపాటి తెలిపారు. సూపర్- 6 పథకాలతో అన్నివర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి, పరిశ్రమలు.. పెట్టుబడుల ఆకర్షణతో, ఏపీని అభివృద్ధి బాట పట్టించిన నాయకుడిగా చంద్రబాబు పేరు చిరకాలం నిలిచి ఉంటుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలు.. ఆశలు.. ఆకాంక్షలు తెలిసిన నాయకుడు గనుకే చంద్రబాబు సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో రాణిస్తూ వారి ఆదరాభిమానాలు పొందగలిగాడని ప్రత్తిపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, వలేటి హిమవంతరావు , గట్టినేని రమేష్, గట్టినేని విజయ్ సాయి, నిర్వాహకులు మండలనేని వెంకటేశ్వరరావు, మండలనేని సుబ్బారావు, మండలనేని శ్రీనివాసరావు , తదితర నాయకులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ హెల్త్ పాలసీని స్వాగతిస్తూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్యమిత్రాలకు హెచ్ఆర్ పాలసీ, శాలరీ పెంపుదల, క్యాడర్ ఇవ్వాలి: రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి

**గుంటూరు సెప్టెంబర్ 5(లక్ష్యం న్యూస్)::**
కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆరోగ్య భీమాని నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగినది ఇది పేదలకు మేలు చేసే పథకం దీని విషయంలో రాష్ట్రంలో ప్రజలంద క్యాబినెట్ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర యూనియన్ కూడా స్వాగతిస్తున్నాము. పేదలకు ఇన్సూరెన్స్ మోడ్లో రెండు లక్షల 50 వేల వరకు ఇన్సూరెన్స్ కంపెనీ 2 లక్షల 50 వేలు నుండి 25 లక్షల వరకు ట్రస్ట్ పరిధిలో ఉంటుంది ఆరోగ్య భీమా విధానాన్ని అమలు పరచాలని అదేవిధంగా హైబ్రిడ్ మోడ్లో 25 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రతి కుటుంబానికి అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది , వ్యాధుల సంఖ్య 3257 దించే విధంగా నిర్ణయం తీసుకోవడం క్లైములు కూడా త్వరగా అయ్యే విధంగా ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం పేదలకు చాలా నాణ్యమైన వైద్యం అందుతుంది ప్రభుత్వం పట్ల రోగులకు మంచి అభిప్రాయం ఏర్పడుతుందిఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత



,గిరిజన కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి స్వాగతించారు వారు మాట్లాడుతూ ముందుగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న2100 ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం మరియు, ఉద్యోగ భద్రత, క్యాడరు, కల్పించాలని పథకం ప్రవేశపెట్టి ముందు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘ నాయకులతో ముందుకు చర్చించి మా యొక్క సార్థక బాధలను గ్రహించి మాకు ఉద్యోగ భద్రత శాలరీ పెంపు ఆరోగ్య బీమా విధానంలో వెళుతున్న సందర్భంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించాలని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, ముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే పథకంలో పనిచేస్తున్న అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ రాష్ట్రంలోని వైద్యమిత్రాలను ట్రస్టు పరిధిలో ఉంచి అప్కస్లో కొనసాగించాలని ఏజెన్సీకి అప్పగించవద్దని మా సర్వీసును పరిగణలో తీసుకొని కాంట్రాక్టు విధానం లోకి మార్చాలని ,ఆంధ్రప్రదేశ్ దళిత, గిరిజన ,వైద్య మిత్ర కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మోడ్రన్ రిచ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం





ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

**వేమూరు సెప్టెంబర్ 5( బాపట్ల జిల్లా) లక్ష్యం న్యూస్:**
సమాజంలో గురువుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అంతే విధంగా పవిత్రమైంది అని కూడా అని మోడ్రన్ రిచ్ పాఠశాల కరస్పాండెంట్ పాలపర్తి ఐజక్ పేర్కొన్నారు, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గురుపూజోత్సవాన్ని జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ మోడ్రన్ రిచ్ పాఠశాలలో విలువలతో కూడిన విద్య అందించడం జరుగుతుందన్నారు, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యతో పాటు ఆటపాటలు నేర్పించడం జరుగుతుందన్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు, కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, విశ్రాంత తెలుగు పండిట్ ముప్పి కృష్ణ కిషోర్, పాఠశాల ప్రిన్సిపల్ జయ, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులందరికీ సమృద్ధిగా ఎరువులు

- ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- యాడ్ చైర్మన్ పూర్ణ కుమారి

అమృతలూరు సెప్టెంబర్ 5( బాపట్ల జిల్లా) లక్ష్యం న్యూస్ : ఖరీఫ్ సీజన్లో రైతులకు కావాల్సిన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి తెలియజేశారు, శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు కావాల్సిన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు , ఎరువుల కొరత ఉంటుందని ఆందోళనతో కొంతమంది రైతులు అవసరానికి మేరా ఎరువులు తీసుకుని నిలువ చేసుకుంటున్నారని ఇందుమూలంగా ఎరువులు కృత్రిమ కొరత ఏర్పడుతుందన్నారు, ఎరువుల కొరత ఉంటుందనే ఆందోళన విడి అవసరానికి సరిపడా ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు, ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు నియోజకవర్గంలో రైతులకు ఎరువులు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ముఖ్యంగా వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘాల ద్వారా ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు, సహకార సంఘాలు అందుబాటులో లేని పక్షంలో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు కావాల్సిన ఎరువులు అందించే విషయంలో వ్యవసాయ అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించినట్టు ఆమె గుర్తు చేశారు, కొందరు కావాలని ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారని పూర్ణ కుమారి విమర్శించారు, రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని సాగుకు కావలసిన ఎరువులు అందించే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు.



యార్డ్ చైర్మన్ పూర్ణ కుమారి

# మంత్రి నారా లోకేష్ కృషితో నియోజకవర్గంలో పరుగులుపెడుతున్న అభివృద్ధి పనులు

## తాడేపల్లి 17వ వార్డులో రజక కమ్యూనిటీహాల్ పనులు పునఃప్రారంభం



**మంగళగిరి సెప్టెంబర్ 05 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి )**

గత ఐదు సంవత్సరాలలో కమ్యూనిటీహాల్ ను పూర్తి చేయలేకపోయిన వైసీపీ మంత్రి నారా లోకేష్ చొరవతో ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించిన నాయకులు మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు పేర్కొన్నారు. తాడేపల్లి 17వ వార్డులోని రైల్వేకట్ట వద్ద వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయిన రజక కమ్యూనిటీ హాలు పనులను టీడీపీ నాయకులు శుక్రవారం పునఃప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వంలో రజక కమ్యూనిటీహాలుకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించగా తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 5 సంవత్సరాలలో కూడా కమ్యూనిటీ హాలును పూర్తి చేయలేకపోయింది. దీంతో ఈ పెండింగ్ పనులను పూర్తిచేయాలని స్థానిక నాయకులు మంత్రి నారా లోకేష్‌ను కోరడంతో ఇటీవల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు. తాడేపల్లికి చెందిన రజక నాయకులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో రజక సామాజిక భవన నిర్మాణానికి గ్రహణం పట్టిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి గుత్తేదారు బేస్మెంట్తో పాటు పిల్లర్ల దశ వరకు పూర్తి చేయగా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయని అన్నారు. త్వరలోనే కమ్యూనిటీహాలును పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల సౌకర్యం కొరకు నూతన కమ్యూనిటీహాళ్ల నిర్మాణం చేయడంతో పాటు పాత వాటిలో సమస్యలను పరిష్కరించేందుకు మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ముందుకు సాగుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, రాష్ట్ర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ గుద్దంటి నాగేశ్వరరావు, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, ఒలేటి రాము, మేకా పుల్లారెడ్డి, ఉద్దంటి ధనుష్, కేళి వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, కొర్రపాటి విజయ్ కుమార్, అద్దంకి మురళీ, దొంతి రెడ్డి సాంబిరెడ్డి, మేకా శ్రీధర్ రెడ్డి, కాజా శ్రీనివాసరావు,


# ప్రత్తిపాటి పుల్లారావును కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన కార్పొరేషన్ డైరెక్టర్ కామినేని సాయిబాబు..

**యడ్లపాడు సెప్టెంబర్ 5 (లక్ష్యం న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ విద్య మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన యడ్లపాడు మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణంలోని, ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయం నందు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. సాయిబాబు వెంట మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన మంత్రి నాదెండ్ల



**కొల్లిపర సెప్టెంబర్05(లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కొల్లిపరలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ గ్రామంలో అత్యధికంగా 19 వేల స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త కార్డులు పొందినవారు కూడా ఈ నెల రేషన్ తీసుకోవచ్చని ఆయన చెప్పారు. మూడో విడత ఉచిత గ్యాస్ బుకింగ్ ద్వారా వచ్చిన గ్యాస్ సిలిండర్లు లబ్ధిదారులకు అందజేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, తహసిల్దార్ సిద్ధార్థ, కూటమి నాయకులు, కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంగీత నాటక అకాడమీ డైరెక్టర్ మాగంటి శాస్త్రి కి సన్మానం

**తెనాలి సెప్టెంబర్05(లక్ష్యం న్యూస్)**



స్థానిక రానలింగేశ్వరపేట కార్యాలయంలొ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఇటీవల రాష్ట్ర సంగీత నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన, బ్రాహ్మణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి మాగంటి వెంకట సుబ్రహ్మణ్య రత్నాకర శాస్త్రి ని ఘనం గా సేవా సమితి సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కొమ్మమూరి కాశీ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ, రాజకీయం గా బ్రాహ్మణ్యానికి తగిన గుర్తింపు, గౌరవం ఇచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ కు బ్రాహ్మణ సేవా సమితి తరఫున హృదయపూర్వక ధ్యవాదములు తెలియ చేశారు. కళలకి కాణాచి అయిన తెనాలి నాటక రంగానికి, సంగీత, సాహిత్య, కళా రంగాలకు ఎందరో పెద్దలు తెనాలి కి పేరు తీసుకువచ్చారని, అటువంటి తెనాలి లొ మాగంటి శాస్త్రి కి నాటక రంగ డైరెక్టర్ పదవి లభించటం చాలా ఆనందదాయకమని అన్నారు. అతి త్వరలో మాగంటి శాస్త్రి గారికి తెనాలి లొ ని బ్రాహ్మణ ప్రముఖుల ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భం గా ఉపాధ్యాయ దినోత్సవం ని పురస్కరించుకొని ప్రముఖ హిందీ టీచర్ కరవది సరస్వతిని సేవా సమితి ఘనంగా సత్కరించింది. సరస్వతి టీచర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సేవా సమితిచే సత్కారం పొందటం మరిచిపోని మధుర సంఘటన అన్నారు. విద్యార్థి నీ విద్యార్థులు అందరూ తప్పని సరిగా హిందీ నేర్చుకోవాలని, దేశం లొ ఎక్కడ ఉద్యోగం వచ్చినా హిందీ భాష వచ్చి ఉంటే వారి జీవితం హ్యాపీ గా ఉంటుందని అన్నారు. పిల్లలు అందరూ కూడా తల్లి తండ్రుల మాట వినాలని, పిల్లల భవిష్యత్ కి బంగారు బాట వేసేది వారి తల్లి దండ్రులే అని అన్నారు. ఈ కార్యక్రమం లొ సేవాసమితి శ్రేయోభిలాషి గుమ్మడి రవీంద్ర బాబు ని, డైరెక్టర్ మాగంటి శాస్త్రి ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమంలొ సేవా సమితి గౌరవాధ్యక్షులు పెద్దిరాజు సత్యనారాయణ, సలహాదారు త్రిపురారిభట్ల దత్తు, ఉపాధ్యక్షులు, సిహెచ్ శ్రీనివాస్, విష్ణుభట్ల మణి కిషోర్, తూములూరు రాజా ఫణింద్ర, కార్యవర్గ సభ్యులు అద్దేపల్లి మాధవ శాస్త్రి, దావులూరి శ్యాం సుందర్ శర్మ, లక్కరాజు లక్ష్మణరావు, కొమ్మమూరు కీర్తి, తదితరులు పాల్గొన్నారు. తొలుత పోతావఝల పురుషోత్తమ శర్మ స్వాగతం పలుకగా మన్నెపల్లి ఆదిశేషగిరి రావు వందన సమర్పణ చేశారు.

# ఎం ఏ ఎం మహిళ ఇంజనీరింగ్ కాలేజీలో టీచర్స్ డే వేడుకలు





**నరసరావుపేట సెప్టెంబర్ 05 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట కేసనపల్లిలోని ఎం ఏ ఎం మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో పాల్గొన్నటువంటి %హీూవీ% కళాశాల చైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు దేశ భవిష్యత్తు అంతా కూడా ఉపాధ్యాయులు చేతుల్లోనే ఉంటుంది అని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు అదేవిధంగా %హీూవీ% కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య పృథ్వీ రాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అనేది ఒక ఉద్యోగం కాదు అది ఒక సామాజిక ఉద్యమం అని ఉపాధ్యాయులు సేవలు గుర్తు చేశారు. స్టూడెంట్స్ అందరూ కూడా కలిసి ఈ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు ఉద్యోగులకు అందరికి కూడా గేమ్స్ నిర్వహించి ఆ గేమ్స్ లో ఎవరైతే యాక్టివ్ ఉన్నారో వాళ్ళందరూ కూడా ప్రైజెస్ ఇచ్చి అక్షింతలు ఉపాధ్యాయుల చేతులకు ఇచ్చి వాళ్ళ పాదాలకు నమస్కరించి ఉపాధ్యాయులు పట్ల వాళ్లకున్న అభిమానాన్ని చాటుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాధినేని రామారావు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ అందరు కూడా పాల్గొనడం జరిగింది

# ఉపాధ్యాయులసేవనుగుర్తించి,గౌరవించడంగొప్పఅదృష్టం.. సువర్ణ నరేంద్ర కుమారి

**యడ్లపాడు సెప్టెంబర్ 5 (లక్ష్యం న్యూస్):**



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి అన్నారు. తిమ్మాపురం గ్రామంలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించరు. అనంతరం నరేంద్ర సువర్ణ కుమారి మాట్లాడుతూ గురువు అంటే:- అంధకారము తొలగించేవారు అజ్ఞానము నుండి జ్ఞాన సంపదను ఇచ్చేవారు అని అన్నారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క సిద్ధాంతం విద్య అనేది సమాజాన్ని తీర్చిదిద్దటంలోనూ ఒక వ్యక్తి ఒక మనిషిని తయారు చేయటమే కాకుండా భౌతిక ప్రపంచం తో పాటు అంతర్గత సత్యాన్ని కూడా కనుగొనడం,విద్యనే లక్ష్యం అని ఆయన నమ్మేవారు,ఆయన విశ్వాసం. ఉపాధ్యాయులు దేశంలో అత్యంత విలువైన ఆలోచనలు గలవారు గా భావించారు అన్నారు. మొట్టమొదట 1962వ సంవత్సరము నుండి భారతదేశంలో ప్రతి సంవత్సరం అతని పుట్టినరోజు సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం గా ఏర్పాటు చేయడం జరిగినదని, సర్వేపల్లిరాధాకృష్ణన్ ఉపాధ్యాయుడు గాను ప్రొఫెసర్ గాను అనేక పదవులు చేసి, ఉపరాష్ట్రపతిగా రెండవ భారత రాష్ట్రపతిగా పనిచేశారన్నారు. అనేకమైన వ్యాసాలు వ్రాసి, అనేక ప్రసంగాలు చేశారన్నారు. రాధాకృష్ణన్ మద్రాసులో క్రిస్టియన్ కళాశాలలో విద్యను అభ్యసించి 1907 లో అక్కడనుండి పట్టభద్రులయ్యారు. అదే కళాశాల నుండి తన మాస్టర్ డిగ్రీని కూడా పూర్తి చేశారని అన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వెంకటాద్రి నాయుడు,కే ఎలీషా,ఎం. రీత రాజేశ్వరి,ఏ. శివ నాగరాజు,బి. శివ నాగేశ్వరరావు,పి. నెహ్రూ బాబు,జి. చాముండేశ్వరి, ఎస్.కె. అబ్దుల్ ఖాదర్,వి. వేమా రెడ్డి, తిమ్మాపురంఎంపీపీస్( హెచ్ ఇ), హెచ్ఎం డి. శ్రీనివాస ప్రసాద్,ఎస్. విజయలక్ష్మి,వి. ప్రవీణ, ఎస్.కె. ఫర్జానా, ఎంపీపీస్( ఎల్ ఈ) ఇన్చార్జి హెచ్ఎం ఎం. విజయ కుమారి,ఆర్. నాగేశ్వరరావు,వై. శ్రీలత. ఎంపీపీస్ ( హెచ్ డబ్ల్యు) హెచ్ఎం సిహెచ్ మహాలక్ష్మి, సిహెచ్. శివ కుమారి,పి. శ్రీను,కే శివ సంధ్య. తిమ్మాపురం, దింతెనపాడు గ్రామాల లో చిరుప్రాయంలో అక్షర బీజం వేసే అంగన్ వాడి వర్కర్స్, ఎన్ శివ పార్వతి, సిహెచ్ శాంత కుమారి,పి. అన్నపూర్ణ,పి. పద్మ,వి. జ్యోతి,కే. మేరీ మార్గ్ గ్రేట్,లకు ఫౌండేషన్ తరపున అభినందన పురస్కార జ్ఞాపిక ను అందజేశారు ఈ కార్యక్రమంలో టీచర్స్ మరియు స్కూల్ విద్యార్థి విద్యార్థినీలు మరియు అంగన్వాడీలు గ్రామ పెద్దలు పావులూరి రాధా, నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణ కుమారి, ఉపాధ్యక్షుడు ఎందేటి ప్రసాద్ రావు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల పోయో... దేవనపల్లి వచ్చె

**హైదరాబాద్, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**

మారిన కవిత ఇంటిపేరు! రాజకీయాలు క్రూరమైనవి. తేడా వస్తే తల్లి, తండ్రి, మామ, కూతురు, అల్లుడు ఏవీ గుర్తుకు రావు. ప్రయోజనాలు ఒక్కటే ప్రధానం. రాజకీయాలు క్రూరమైనవి. తేడా వస్తే తల్లి, తండ్రి, మామ, కూతురు, అల్లుడు ఏవీ గుర్తుకు రావు. ప్రయోజనాలు ఒక్కటే ప్రధానం. బీఆర్ఎస్‌కు కొరకరాని కొయ్యగా మారిన కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత, సొంత పార్టీ శ్రేణులకు టార్గెట్ అయ్యారు. రాజకీయ ప్రత్యర్థుల అస్త్రాలను అందిస్తూ, పార్టీని బద్నాం చేస్తోందని కవితపై బీఆర్ఎస్ కార్యకర్తలు , నాయకులు రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల నాడు కవితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. ఆ మరుసటి రోజు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి ఆమె రాజీనామా చేశారు. దీంతో ఆమెకు బీఆర్ఎస్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఇదే సందర్భంలో కల్వకుట్ల కవిత ఇంటి పేరును కూడా బీఆర్ఎస్ మార్చేసింది. దేవనపల్లి కవిత అని ఆమెను పిలవడం ఆసక్తికర పరిణామం. కవిత భర్త అనిల్‌కుమార్ ఇంటిపేరు దేవనపల్లి. ఇంతకాలం కవిత తన పుట్టింటి ద్వారా సంక్రమించిన ఇంటిపేరుతోనే రాజకీయంగా పాపులర్ అయ్యారు. అయితే కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కాస్త, రాజకీయ రంగు పులుము కోవడంతో అటు వైపు నుంచి కూడా అదే రేంజ్‌లో ఎదురు దాడికి దిగుతున్నారు. అందుకే కవితకు కల్వకుంట్ల ఇంటి పేరుకు సంబంధం లేదని ప్రచారం మొదలు పెట్టారు. ఇకపై మెట్టినింటి ఇంటిపేరుతోనే రాజకీయంగా ఏదైనా చూసుకోవాలని బీఆర్ఎస్ అభిప్రాయం. వైఎస్ జగన్‌తో రాజకీయంగా విభేదించిన షర్మిల విషయంలోనూ వైసీపీ ఇదే స్టాండ్ తీసుకున్న సంగతి తెలిసిందే. షర్మిల భర్త అనిల్‌కుమార్ ఇంటి పేరు మొరుసుపల్లి. అయితే షర్మిల మాత్రం తన తండ్రి వైఎస్సార్ పేరు ప్రతిష్టలను వాడుకుంటున్నారు. షర్మిల రాజకీయ అడుగులు తమ నాయకుడు జగన్‌కు నష్టం తెస్తుండడంతో ఆమెతో వైఎస్సార్ కుటుంబానికి సంబంధం లేదని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అంటున్న మాట. అందుకే ఆమె వైఎస్ షర్మిల కాదు?మొరుసుపల్లి అని వైసీపీ శ్రేణులు చెప్పడం.బీఆర్ఎస్ కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత తన ట్విట్టర్ హ్యాండిల్ లో కూడా ఆ మార్పులు చేశారు. ఇంతకు ముందు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అని పెట్టుకున్న కవిత ఇప్పుడు వాటిని తీసేశారు. కేవలం మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అని పెట్టుకున్నారు. అదే విధంగా ట్విట్టర్ అకౌంట్ లో బీఆర్ఎస్ లోగోను కూడా తీసేశారు. ఎడుమ వైపు ఉన్న కారు గుర్తును తొలగించారు కల్వకుంట్ల కవిత. మూడు రోజులు క్రితం కవిత మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.. వ్యాఖ్యలు చేసిన అనంతరం బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకోవడం.. మళ్లీ కవిత కొత్త విషయాలు చెప్పడం అన్నీ రెండు రోజుల గ్యాప్ ల్లోనే అయిపోయాయి. ముందుగా కేసీఆర్ బద్నాం కావడానికి కారణం ఇద్దరు, ముగ్గురే కారణం అని చెప్పింది.. 'హరీష్ రావు, సంతోష్ రావు, మెగా కృష్ణా రెడ్డి వల్లే కేసీఆర్ ఇన్ని మాటలు పడుతున్నారు. నా మీద కూడా అనేక ఆరోపణలు చేశారు. కానీ నేను వాటిని తట్టుకుని నిలబడ్డాను. హరీష్ రావు, సంతోష్ లు అవినీతి అనకొండలు. కేసీఆర్ చుట్టూ అవినీతి అనకొండలు చేరి మరకలంటిస్తున్నారు' అని ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్నంత పనే చేసిందిగా.. ఇద్దరి ఇరిగేషన్ అధికారుల వద్ద వందల కోట్లు దొరికాయని కూడా కవిత ఆరోపణలు చేశారు.

# శ్రీశ్రీశ్రీ పోలమాంబ(సప్త మాతృక)అమ్మవార్ల ఆలయం సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మూసివేత



విశాఖపట్నం ఎండాడ లక్ష్యం ప్రతినిధి సెప్టెంబర్ 5

ఋషికొండ స్వర్ణ భారతి నగర్ లో వెలసి యున్న శ్రీ పోలమాంబ (సప్తమాతృక) అమ్మవార్ల ఆలయం ఈనెల 7వ ఆదివారం భాద్రపద మాస శుద్ధ పౌర్ణమి రోజున సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఉదయం యధావిధిగా నిత్య పూజలు నిర్వహించి అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించిన పిమ్మట ఉదయం 12 గంటల నుంచి ఆలయ మూసివేస్తు నట్లు తదుపరి తర్వాత రోజు సోమవారం ఆలయ సంప్రోక్షణ జరిపంచిన అనంతరం తొలి పూజ నిర్వహించి పిమ్మట ఉదయం 8 గంటల నుంచి పునః దర్శనాలు కల్పిస్తామని ఆలయ ధర్మకర్త చెన్నై దాస్ మరియు ఆలయ అర్చకులు సంజీవ్ కుమార్ శర్మ వివరించారు.

# ప్రజలనుండి అర్జీలు స్వీకరించిన మంత్రి నాదెండ్ల



**తెనాలి సెప్టెంబర్05(లక్ష్యం న్యూస్)**

రాష్ట్ర ఆహారపౌరసరఫరాల శాఖమంత్రి, శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్,శుక్రవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో,ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులు,సాధారణ ప్రజలు తమ సమస్యలపై మంత్రికి వినతిపత్రాలు అందజేశారు.పెన్షన్లు,ఇంటి స్థలాలు మంజూరు వంటి సమస్యల గురించి అర్జీలు వచ్చాయని,కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి, ఎటువంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తుందని,సమస్యలు పరిష్కారం కోసం వచ్చేవారికి తమ కార్యాలయంలో సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యేల్లో చీలిక...

ఒంగోలు, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విచిత్ర పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి శాసనసభకు హాజరు కావడం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు హాజరవుతానని చెబుతున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చే ధైర్యం లేదని చంద్రబాబుకి సవాల్ చేస్తున్నారు. అసలు బుద్ధి జ్ఞానం ఉందా అంటూ చంద్రబాబు ప్రశ్నించిన జగన్ తీరులో మార్పు రావడం లేదు. ఆయుధం ఇవ్వండి యుద్ధం చేస్తా అన్నట్టు ఉంది జగన్మోహన్ రెడ్డి. అంతకుమించింది ఏంటంటే.. అధికార పార్టీపై పోరాటం చేసేందుకు.. అదే అధికార పార్టీకి అనుమతి కోరినట్టు ఉంది. అయితే ప్రస్తుతం జగన్ వైఖరి ఇంటా బయట చర్చ జరుగుతోంది. శాసనమండలి సమావేశాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు హాజరవుతున్నారు. మరి శాసనసభకు ఏం బాధ వచ్చింది అనేవారు ఉన్నారు. పోనీ హోదా ఇస్తే.. గంటలకు గంటలు మాట్లాడే అవకాశం ఇచ్చినా జగన్ మాట్లాడగలరా? ప్రమాణ స్వీకార సమయంలోనే ఆయన పూర్తిగా అయోమయానికి గురయ్యారు. చాలా ఆత్మ నున్యతా భావంతో మాట్లాడారు. అటువంటి వ్యక్తి వచ్చి 164 మంది ఎమ్మెల్యేలను ఎదుర్కోవడం సాధ్యమా? అది అయ్యే పనేనా? అందుకే జగన్తో పని లేకుండా ఓ ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారని ప్రచారం నడుస్తోందివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈసారి పేరు మోసిన నేతలు ఎవరూ గెలవలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి, కడప జిల్లా నుంచి అమర్నాథ్ రెడ్డి, మరో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి లాంటి వారే గెలిచారు. మిగతా వారంతా పెద్దగా తెలియని వారే. అయితే ఇప్పుడు జగన్ అభిప్రాయంతో సంబంధం లేకుండా.. ఓ ఆరుగురు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారని ప్రచారం నడుస్తోంది. అయితే అనర్హత వేటు భయంతోనే వారు సభకు హాజరవుతున్నట్లు సమాచారం. సభకు సమాచారం ఇవ్వకుండా 60 పని దినాలు హాజరు కాకపోతే అనరాహత వేటు వేయవచ్చు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వైసిపి సభ్యులు హాజరు కాలేదు. ఒకే ఒక్క రోజు గవర్నర్ ప్రసంగం నాడు సభకు హాజరయ్యారు. ఆరోజు హాజరు వేసుకున్నారు. కానీ అది చెల్లదని తేలింది. తరువాత కొందరు దొంగ చాటుగా వచ్చి సంతకాలు పెట్టినట్లు తెలియడంతో స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.సెప్టెంబర్ నెలలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలునిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ సమావేశాలకు హాజరు కాకుంటే మాత్రం.. 60 రోజుల కోటా పూర్తి అయిపోతుంది. అందుకే వైసీపీ ఎమ్మెల్యేలు ఒకరితో ఒకరు మాట్లాడుకుని అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. అలా సభకు వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పాలని భావిస్తున్నారు. అయితే ఆ ఆరుగురు ఎవరు అన్నది మాత్రం తెలియడం లేదు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం సభకు హాజరవుతారని బలంగా ప్రచారం జరుగుతోంది. అయితే వారిని కచ్చితంగా ఆపేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తారు. ఆ ఆరుగురు సభ్యులు సభకు హాజరైతే మాత్రం జగన్మోహన్ రెడ్డి బరువు పోవడం ఖాయం. అయితే ఇందులో తొలిసారిగా ఎమ్మెల్యేలు అయిన వారు ఉన్నారు. కనీసం సభలో మాట్లాడకుండా తమ పదవీకాలం ముగిస్తే.. తమకు ఏం ప్రయోజనమని.. కనీసం మాజీ ఎమ్మెల్యేల కోటా కింద పెన్షన్ తో పాటు రాయితీలు తీసుకోలేమని బాధపడుతున్న వారు ఉన్నారు. అందుకే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఇప్పుడు ఏం చేద్దాం...

## రాధా కార్యకర్తలతో మంతనాలు

విజయవాడ, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్

బెజవాడలో ఆ లీడర్‌కి సీనియారిటీ ఉన్నా? కాలం కలిసి రావడం లేదా? వాళ్ళు పోతే వీళ్ళు, వీళ్ళు పోతే వాళ్ళు అంటూ? పదిహేనేళ్ళు వెయిట్ చేశాం. ఇక మావల్ల కాదని ఆ నేత అనుచరగణం ఎందుకు అంటోంది? తమ నాయకుడిని వాళ్ళు ఎలా చూడాలనుకుంటున్నారు? ఇప్పుడాయన ఎలా ఉన్నారు? అసలింతకీ ఎవరా లీడర్? ఏంటాయన ఎదురుచూపుల కథ? బెజవాడ రాజకీయాల్లో వంగవీటి పేరు ఒక బ్రాండ్. ఇంకా చెప్పుకోవాలంటే? ఏపీ పాలిటిక్స్ మొత్తాన్ని కూడా ప్రభావితం చేయగలిగిన పేరు అది. దివంగత వంగవీటి రంగా కుమారుడిగా? రాధాకి కూడా అదే గుర్తింపు ఉంది. తండ్రి ఒకసారి, తల్లి రెండు విడతలు ఎమ్మెల్యేలు అవగా? రాధా ఒక్క విజయానికే పరిమితం అయ్యారు. 20 ఏళ్ల రాజకీయ జీవితంలో మూడు సార్లు పోటీ చేసి ఒక్కసారి మాత్రమే గెలవగలిగారాయన. మొత్తం ఐదు ఎన్నికల్ని చూసిన రాధా? రెండు విడతలు పోటీకి దూరంగా ఉన్నారు. అత్యంత చిన్న వయసులో ఎమ్మెల్యే అయిన రికార్డ్ ఆయన పేరిట ఉన్నా? ఆ ఒక్కసారి మినహా? మరెప్పుడూ ఆయన పవర్‌లోలేరు. ఇపుడు అదే? ఆయన సొంత కేడర్‌ని కలవరపెడుతోందట. తొలిసారి 2004లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి మొదటి ప్రయత్నంలోనే ఎమ్మెల్యే అయ్యారు రాధా. అప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలోకి వచ్చింది. ఆ ఐదేళ్ళు మాత్రమే ఆయన అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ తర్వాత నుంచి రాధా పొలిటికల్ కెరీర్ పరిశీలిస్తే.. ఎన్నడూ అధికారంలో లేరు. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓడిపోయి అధికారానికి దూరమయ్యారు. 2014లో వైసీపీ తరఫున పోటీ చేసి ఓడిపోయి ప్రతిపక్షంలో ఉన్నారు.ఇక 2019లో టిడిపిలో చేరినా?. అప్పుడు ఆ పార్టీకి పవర్ పోయింది. ఈ క్రమంలో? 2024లో వైసీపీలో చేరాలని ప్రతిపాదనలు వచ్చినా? ఆయన మాత్రం టిడిపిలోనే కొనసాగి 20 ఏళ్ల తర్వాత అధికార పార్టీలో ఉన్నారన్నది వంగవీటి వర్గం మాట. నిలకడ లేకుండా? ప్రతి ఎన్నికల టైంలో గెలవబోయే పార్టీ నుంచి ఓడిపోయే పార్టీలోకి వెళ్ళటం ద్వారా అధికారం, పదవులు రాధాకు దక్కకుండా పోయాయన్నది ఆయన వర్గం మాట. అదంతా ఒక ఎత్తయితే? ఇప్పుడు అధికార పార్టీలో ఉన్నాసరే? ఆయనకు పదవులు దక్కడం లేదన్న ఆవేదన పెరుగుతోందట వంగవీటి అభిమానుల్లో. తెలుగుదేశం పార్టీలో రాధా చేరినప్పుడు ఆయనపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వచ్చినా ఖాతరు చేయలేదు. పార్టీకి స్టార్ క్యాంపెయినర్ గా ఎన్నికల్లో పనిచేశారు. ఈసారి గెలిచిన తర్వాత రాధాకు కచ్చితంగా ఎమ్మెల్సీ ఇస్తారని ఆశపడింది ఆయన వర్గం. అధిష్టానం కూడా అంతకు ముందే హామీ ఇచ్చిందని, ఈసారి పార్టీ అధికారంలోకి వస్తే రాధాను ఎమ్మెల్సీగా చూస్తామని ఆయన వర్గం వెయిట్ చేసింది. తనకు ఫలానా పదవి కావాలని రాధా ఎప్పుడూ అడగలేదని, ఆయనకు పదవుల మీద పెద్దగా వ్యామోహం లేదని అంటున్నా? మానేతను ఒక హోదాలో చూడాలన్నది వంగవీటి అభిమానుల ఆశగా చెప్పుకుంటున్నారు. ఆ మధ్య ఖాళీ అయిన ఎమ్మెల్సీ సీట్లలో ఛాన్స్ దక్కకపోవడంతో?మళ్ళీ అవకాశం రావాలంటే? 2027దాకా ఎదురు చూడక తప్పని పరిస్థితి. దీంతో ఇంకెన్నాళ్ళు ఈ వెయిటింగ్ అంటూ డీలా పడుతున్నారట మాజీ ఎమ్మెల్యే అనుచరులు. తమ నాయకుడికి పదవులపై ఆశ లేకపోయినా తాము మాత్రం ఆయన్ని చట్టసభలో చూడాలని కోరుతున్నామన్నది వాళ్ళ మాట. అందుకోసం 15 ఏళ్లుగా వెయిట్ చేస్తున్నామని, టీడీపీ అధిష్టానం ఇకనైనా గుర్తించి ఆయన స్థాయికి తగ్గ పదవి ఇవ్వాలని కోరుతున్నారట. ఇన్నాళ్ళు అవకాశం లేక వెయిటింగ్ లో ఉన్నామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా వెయిటింగ్ అంటే? ఇబ్బందేనంటూ మనసులో మాట బయట పెడుతోందట వంగవీటి అనుచరగణం. దీన్ని టీడీపీ అధిష్టానం ఎలా తీసుకుంటుందో చూడాలి మరి.

# లక్ష చీర గణపతి దర్శనాలు నిలిపివేత

విశాఖపట్నం లక్ష్యం న్యూస్

భక్తి ముసుగులో వ్యాపారానికి తెర లేపిన నిర్వహకులకి అధికారులు షాక్ ఇచ్చారు. లక్ష చీరల వస్త్ర గణపతి దర్శనాలు నిలిపివేసారు. లక్ష చీరల గాజువాక వస్త్ర గణపతి మండపం నిర్వహకుల తీరు వివాదాస్పదంగా మారింది. భక్తీ ముసుగులో కమర్షియల్ టికెట్స్, చీరల కొనుగోలు చెయ్యడానికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. పోలీసుల అదేశాలు పెడ చెవిన పెట్టీ.. దర్శనం ఫీజు, పార్కింగ్ రుసుము, చీరల అమ్మకాలు జరిపారు నిర్వహకులు. భక్తుల భద్రత, సౌకర్యాల పాటించడంలో డొల్ల తనం ఉందని అధికారులు నోటీసులు జారీ చేసారు. భక్తుల భద్రతకి ప్రమాదం ఉన్న నేపథ్యంలో దర్శనాలు నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. విద్యుత్ నిలిపి వేసి భక్తులని బయటకి పంపించేసారు

# కారు పార్టీని ఇబ్బందుల్లో పెట్టిన కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కవిత రేపు పార్టీకి, ఎమ్మెల్సీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కల్వకుంట్ల కవిత కారు పార్టీని రాజకీయంగా పూర్తిగా ఇబ్బందుల్లోకి నెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిలో హరీశ్ రావు, సంతోష్ రావు ప్రమేయం ఉందని, తన తండ్రి నిర్దోషి అని చెప్పేందుకు కవిత ప్రయత్నం చేశారు. అయితే కల్వకుంట్ల కవిత కేసీఆర్ పై నెగిటివ్ కామెంట్స్ చేయకపోయినా ఆయనకే సూటిగా ఈ విమర్శలు తాకే అవకాశముంది. అది చిన్న పిల్లవాడికైనా అర్థమవుతుంది. కేసీఆర్ ప్రమేయం లేకుండా హరీశ్ రావు, సంతోష్ రావులు అవినీతికి పాల్పడి, వేల కోట్లు సంపాదించుకున్నారని, అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటే నమ్మేవారు ఎవరూ లేరు. ఎందుకంటే గతపదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కు తెలియకుండా ఏమీ జరగదన్న విషయం అందరికీ తెలుసు.కల్వకుంట్ల కవిత మాత్రం తన తండ్రి మంచోడని, వాళ్లిద్దరే విలన్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేసి కేసీఆర్ ను కూడా ఈ వివాదంలోకి లాగేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సమయంలో కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీని ఖచ్చితంగా ఇబ్బందుల్లోకి పడేస్తాయనే చెప్పాలి. పార్టీ నేతగా మాత్రమే కాదు.. కేసీఆర్ కుమార్తెగా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు జనంలోకి నేరుగా వెళతాయి. అసెంబ్లీ సమావేశాల్లో హరీశ్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించుకునేందుకు చేసిన ప్రయత్నాన్ని కవిత దానిపై నీళ్లు కుమ్మరించినట్లయింది. ఇప్పుడు తెలంగాణ సమాజం కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఖచ్చితంగా నమ్ముతుంది. అది కేసీఆర్ చేశారా? హరీశ్ రావు చేశారా. సంతోష్ రావు చేశారా? అన్నది పక్కన పెట్టి బీఆర్ఎస్ చేసిందన్నది మాత్రం అందరికీ అర్థమయింది. అందువల్లనే కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.ఇన్నాళ్లూ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ చేసిన ఆరోపణలు రాజకీయపరమైనవిగా జనానికి చెప్పుకునే ఛాన్స్ ఇప్పుడు కారు పార్టీ కోల్పోయిందనే చెప్పాలి. కవిత తన వ్యక్తిగత కక్షలతో పార్టీని రాజకీయ ఇబ్బందుల్లోకి నెట్టిందనే చెప్పాలి. కవిత ఏం ఆశించి... ఎందుకు ఆగ్రహించి ఈ విమర్శలు చేసినా ఏతావాతా నష్టపోయేది పార్టీ మాత్రమే. అది అందరికీ తెలుసు. కవితపై ఒకవేళ పార్టీ చర్య తీసుకున్నప్పటికీ అప్పటికే జరగాల్సి నష్టం పార్టీకి దారుణంగా జరిగిపోయింది. గత కొన్నాళ్లుగా కవిత చేస్తున్న వ్యాఖ్యలు పార్టీని ఇబ్బందిపెడుతున్న కాళేశ్వరం పై చేసిన కామెంట్స్ తో ఇక కోలుకోలేని దెబ్బతీసిందని గులాబీ పార్టీ కార్యకర్తలే వాపోతున్నారు. కవిత వరసగా తన కుటంబ సభ్యులను, కేసీఆర్ చుట్టూ ఉన్న వారిని టార్గెట్ చేయడంతో ఆ అపప్రధ పెద్దాయనకు కూడా చుట్టుకుని పార్టీకి భవిష్యత్ లేకుండా కవిత చేస్తున్నారన్న అభిప్రాయం పార్టీలో బలంగా వినపడుతుంది. .

# కొత్త దశలోకి భారత్?చైనా సంబంధాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో, భారత్?చైనా సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి. మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా?భారత్‌ను దగ్గర చేశాయి.ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ తీసింది. ఈ టారిఫ్‌లు భారత ఎగుమతులు, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా, భారత్ తన ఆర్థిక స్థిరత్వం కోసం చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సమావేశాల్లో ఇరు దేశాల నాయకుల సమావేశం ఈ మార్పుకు నాంది పలికింది. అమెరికా ఒత్తిడి ఎదుర్కొనేందుకు భారత్, చైనా కలిసి నిలబడాలనే సందేశాన్ని ఈ సమావేశాలు ఇచ్చాయి. చైనా కూడా ఈ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ, భారత్‌తో సహకారాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇరు దేశాల స్నేహం ఆసియా, ప్రపంచ ఆర్థిక వృద్ధికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.2020 గల్వాన్ లోయ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికుల మరణం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి ఇరు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి, ఇది మూడు నాలుగేళ్లపాటు ఉద్రిక్తతలను కొనసాగించింది. అయితే, 2014 తర్వాత చైనా భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా స్వాధీనం చేసుకోలేదని, గల్వాన్, డోక్లాం వంటి ప్రాంతాల్లో భారత సైన్యం దృఢంగా నిలబడిందని గమనించాలి. ఇక 1962 భారత్?చైనా యుద్ధంలో చైనా అక్సాయ్ చిన్‌లో 30 వేల చ.కి.మీ భూమిని ఆక్రమించుకుంది. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో చైనా సరిహద్దు అతిక్రమణలకు పాల్పడింది. అయితే, ఇటీవలి కాలంలో చైనా యుద్ధం కాకుండా శాంతి, సహకారాన్ని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2024లో ఎస్‌సీవో సమావేశం తర్వాత చైనా సైనికులను ఉపసంహరించుకోవడం, కమాండెంట్ స్థాయి చర్చలు, విదేశాంగ మంత్రుల పరస్పర పర్యటనలు ఈ దిశలో సానుకూల సంకేతాలు.భారత ఆర్థిక స్థిరత్వం ఈ కొత్త విధానానికి పునాదిగా నిలుస్తోంది. 655 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు, 1% కన్నా తక్కువ జీడీపీ లోటు, నెలవారీ 68.7 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 2.4% రిటైల్ ఇన్‌ఫ్లేషన్, 8.9% సివిల్ ఉత్పాదక రంగ వృద్ధి, 7.8% స్టీల్ వినియోగం వంటి గణాంకాలు భారత్ యొక్క ఆర్థిక బలాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా, 81 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులతో భారత్ ఆర్థిక శక్తిగా ఉద్భవిస్తోంది. ఈ బలమైన ఆర్థిక నేపథ్యంలో భారత్ యుద్ధాన్ని కోరుకోవడం లేదు. అదే సమయంలో, చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించింది. గల్వాన్ ఘటన తర్వాత నీటిలో కరిగే ఎరువుల తయారీ టెక్నాలజీని అభివృద్ధి చేసుకోవడం ద్వారా చైనా నుంచి ఎరువుల దిగుమతులను గణనీయంగా తగ్గించింది.భారత్ చైనాతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నప్పటికీ, పూర్తిగా నమ్మడం లేదు. 1962 యుద్ధం, నెహ్రూ హయాంలో చైనా దురాక్రమణలు, టిబెట్ విషయంలో అనుమానాలు వంటి గత అనుభవాల నేపథ్యంలో భారత్ అతి జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రతిపాదించిన ఎనిమిది సూత్రాలు సరిహద్దు ఒప్పందాలకు కట్టుబడటం, ఎల్‌ఏసీని గౌరవించడం, శాంతి కొనసాగించడం చైనాతో సంబంధాలను నిర్వహించడంలో భారత్ యొక్క వ్యూహాత్మక దృష్టిని చూపిస్తున్నాయి. అదే సమయంలో, భారత్ అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య, రాజకీయ సంబంధాలను బలోపేతం చేస్తోంది. జపాన్‌తో 10 బిలియన్ డాలర్ల వాణిజ్య ఒప్పందం, బుల్లెట్ రైలు చర్చలు, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య ఒప్పందాలు భారత్ యొక్క బహుముఖ విధానాన్ని సూచిస్తున్నాయి. ఈ వ్యూహం ద్వారా భారత్ చైనాకు దగ్గరవుతూనే, దాని ఆధిపత్యానికి లొంగకుండా, అమెరికా ఒత్తిడిని తట్టుకునే సమతూక విధానాన్ని అవలంబిస్తోంది.

# ఎట్లుండె... ఎట్లాయ్యె...

హైదరాబాద్, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్

శీర్షిక చదవగానే ఎక్కడో విన్నట్లు ఉంది కదా.. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ స్లోగన్ 'ఎట్లుండె తెలంగాణ.. ఎట్లమారె తెలంగాణ'ను కాస్త మార్చాం. ఎందుకంటే ఇప్పుడు ఆ స్లోగన్ బీఆర్ఎస్‌కు సరిగ్గా సరిపోతుంది. పవర్ పాలిటిక్స్, ఆధిపత్యపోరు అంతర్గత కలహాలతో పార్టీ సతమతమవుతోంది. తెలంగాణ రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్న పార్టీ, ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో బలంగా ఉద్భవించి, దాదాపు ఒక దశాబ్దంపాటు అధికారంలో కొనసాగిన ఈ పార్టీ, ఇప్పుడు ఓటమి, నాయకుల బయటకు వెళ్లడం, కీలక నాయకుల దూరం వంటి సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. వీటికితోడు తాజాగా అంతర్గత కొట్లాటలు క్యాడర్‌లో అనేక అనుమానాలు, ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ 2001లో కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్)నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడింది. తెలంగాణ ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన ఈ పార్టీ, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ వ్యూహాత్మక నాయకత్వం, హరీశ్‌రావు, కేటీఆర్, కవిత వంటి కుటుంబ సభ్యుల బలమైన మద్దతు, రాష్ట్ర ప్రజల ఆదరణతో బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలమైన శక్తిగా మార్చాయి. 2014, 2018 ఎన్నికల్లో వరుస విజయాలతో పార్టీ తన ఆధిపత్యాన్ని స్థిరపరిచింది. అయితే, ఈ విజయాల వెనుక కొన్ని సమస్యలు మొదలయ్యాయి. అధికారంలో ఉండగా, బీఆర్ఎస్‌పై వ్యతిరేకత పెరగడం, ఆరోపణలు, కొన్ని విధానాలపై విమర్శలు బలపడ్డాయి. ప్రజల అసంతృప్తి, ప్రతిపక్షాల బలోపేతం క్రమంగా బీఆర్ఎస్ బలాన్ని సన్నగిల్లేలా చేశాయి.2022లో కేసీఆర్ జాతీయ రాజకీయ ఆకాంక్షలతో టీఆర్ఎస్ పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ )గా మార్చారు. ఈ నిర్ణయం పార్టీ దృష్టిని తెలంగాణ రాజకీయాల నుంచి జాతీయ స్థాయికి మళ్లించినప్పటికీ, ఇది తెలంగాణలోని స్థానిక సమస్యల నుంచి దృష్టిని మరల్చిందనే విమర్శలు వచ్చాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఊహించని ఓటమిని చవిచూసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గులాబీ పార్టీ రాజకీయ ఆధిపత్యం క్షీణించింది.2023 ఎన్నికల ఓటమి తర్వాత, బీఆర్ఎస్‌లో అస్థిరత మరింత పెరిగింది. పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్, బీజేపీలో చేరారు. ఇది పార్టీ బలాన్ని మరింత దెబ్బతీసింది. అంతేకాక, కేసీఆర్ కూతురు కవిత ఆధితప్యం కోసం పార్టీ విధానాలను తప్పు పట్టడం అగ్గి రాజేసింది. చివరకు హరీశ్‌రావు, సంతోష్‌రావు టార్గెట్‌గా చేసిన ఆరోపణలు పార్టీ నుంచి సస్పెండ్ చేసే వరకు వెళ్లాయి. కవిత, ఒకప్పుడు పార్టీలో ముఖ్యమైన నాయకురాలిగా ఉండేది. ఇప్పుడు ఆమె దూరం కావడం, ఒకవైపు కుటుంబంలోని అంతర్గత సమస్యలను సూచిస్తుండగా, మరోవైపు పార్టీలో నాయకత్వ సంక్షోభాన్ని స్పష్టం చేస్తోంది. ఈ పరిణామాలు ఆఖ యొక్క భవిష్యత్తుపై ఆందోళనలను పెంచాయి. దీంతో క్యాడర్‌లో కూడా కలవరం మొదలయ్యాయి. అధిష్టానంపై అనేక అనుమానాలు, ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి.

# సమాజంలో అధ్యాపకుల పాత్ర కీలకమైనది ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్ లక్ష్యం న్యూస్

సమాజంలో విద్యార్థులకు పాఠాలు నేర్పే అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమైనదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో కంటోన్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలకు చెందిన అధ్యాపకులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులతో పాటు ప్రస్తుతం విధులలో ఉన్న ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు వారి సేవలను గుర్తించి ప్రశంస పత్రంతో పాటు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ భావితరాలకు విద్యను అందించే ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టి అందరికీ సాంకేతికత పట్ల మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కోరారు. పాఠశాల పూర్తయిన అనంతరం బస్తీలలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా విద్యార్థులను ప్రోత్సహించనునట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులుగా తాము చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రోత్సాహం ఉంటే మున్ముందు మరిన్ని నూతన కార్యక్రమాలు తీసుకుంటామని అధ్యాపకులు తెలిపారు.

# కవిత ఒంటరి

హైదరాబాద్, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్

భారత రాష్ట్ర సమితి చరిత్రలో మహిళా నాయకులు ఎప్పుడు కూడా ఇంత ఐక్యంగా లేరు. నా మీద సస్పెన్షన్ తర్వాత మహిళా నేతలు అందరూ కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సంతోషం. ఇదే నేను కోరుకుంటున్నది. అధ్యక్షుడికి.. కింది స్థాయి కార్యకర్తకు యాక్సిస్ ఉండాలని భావిస్తున్నాను. ఇప్పటికైనా మహిళా నేతలను గుర్తించారు" ఇవీ బుధవారం నాటి విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు.. నిన్నటి విలేకరుల సమావేశంలో ఒంటరిగానే కవిత మాట్లాడారు. యాదృచ్ఛికంగా ఆమెను ఒంటరి చేసే ప్రయత్నాలను గులాబీ పార్టీ విజయవంతంగా చేపడుతోంది.గురువారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో గతంలో జాగృతిలో పనిచేసిన వారంతా కవితకు వ్యతిరేకంగా మాట్లాడారు. మేడే రాజీవ్ సాగర్, రాజారామ్ యాదవ్, ప్రశాంత్ వంటి వారు తీవ్ర స్వరంతో కవితను విమర్శించారు. వీరంతా కూడా తెలంగాణ జాగృతిలో కీలకంగా పనిచేశారు. గడచిన 18 సంవత్సరాలుగా వీరంతా కూడా కవిత వెన్నంటే ఉన్నారు. ఎప్పుడైతే కవిత భారత రాష్ట్ర సమితిలో ఉన్న కీలక నాయకుల మీద ఆరోపణలు చేయడం.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఒక్కసారిగా వీరంతా విలేకరుల సమావేశం ద్వారా అసలు విషయాలను బయటపెట్టారు.. తామంతా గులాబీ పార్టీలోనే ఉంటామని.. కెసిఆర్ తోనే కొనసాగుతామని.. కారు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. దీనికి తోడు కవిత చేసిన వ్యాఖ్యలను ప్రముఖంగా ప్రస్తావించారు."ఇన్ని రోజులపాటు మేము మీతో పాటు ప్రయాణం చేశాం. ఎన్నడైనా మీరు మా గురించి అడిగారా.. మా గురించి పట్టించుకున్నారా.. మేము ఏం తిన్నాం.. ఎలా ఉన్నాం.. అని అడిగారా లేదు కదా.. అలాంటప్పుడు మిమ్మల్ని కల్వకుంట్ల తారకరామారావు ఎందుకు అడగాలి.. మీ గురించి ఎందుకు పట్టించుకోవాలని" జాగృతి నేతలు ప్రశ్నించారు.కవిత చేసిన వ్యాఖ్యలతో ఒక రకంగా భారత రాష్ట్ర సమితి రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్నది. సోషల్ మీడియాలో కాంగ్రెస్, బిజెపి నాయకులు గులాబీ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నారు. కవితకు సంఘీభావంగా మాట్లాడుతున్నారు. దీంతో గులాబీ పార్టీ పెద్దలు రంగంలోకి దిగి కవితకు అండగా ఉన్న వారందరినీ కూడా బయటకు పిలిపించి మాట్లాడించారు. ఆమెకు వ్యతిరేక స్వరం వినిపించేలా చేశారు. మొత్తంగా ఆమెను ఒంటరి చేసే ప్రయత్నాన్ని విజయవంతంగా అమలు చేశారు. ఇటీవల జాగృతికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని కవిత ఎంపిక చేసిన క్రమంలో.. వీరందరికీ కూడా స్థానం లభించలేదు. బహుశా అందువల్లే కవిత మీద విమర్శలు చేస్తున్నారని జాగృతి నాయకులు అంటున్నారు.. కీలక నాయకులు కవితకు వ్యతిరేకంగా స్వరం వినిపించిన నేపథ్యంలో.. జాగృతి అధినాయకురాలు ఎలాంటి అడుగులు వేస్తారు.. గులాబీ పార్టీ పెద్దల కుట్రలను ఎలా తిప్పి కొడతారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది.


# విజయ్ ఆంటోనీ, అరుణ్ ప్రభు, రామాంజనేయులు జవ్వాజీ, సర్వంత్ రామ్ క్రియేషన్స్, విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ 'భద్రకాళి' నుంచి పవర్ ఫుల్ సాంగ్ జిల్ జిల్ రిలీజ్




తెలుగు ప్రేక్షకులను అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో 'భద్రకాళి' వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ఫస్ట్ సింగిల్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ తాజాగా జిల్ జిల్ సాంగ్ ని రిలీజ్ చేశారు. విజయ్ ఆంటోని పవర్ ఫుల్ సాంగ్ గా కంపోజ్ చేశారు. భోలే షావలి స్వయంగా రాసి పాడిన ఈ సాంగ్ హై ఎనర్జీతో ఆకట్టుకుంది. సాంగ్ లోని పవర్ ప్యాక్డ్ విజువల్స్ సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచాయి.తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది.ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది.నటీనటులు: విజయ్ ఆంటోని, వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బోట్, రియా జిత్తు, మాస్టర్ కేశవ్

# కూటమి నేతల్లో ఓవర్ కాన్ఫిడెన్స్

**విజయవాడ, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**
అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు అతి విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ఇక మనకు తిరుగేలేదనిపిస్తుంది. మరో కొన్ని దశాబ్దాల పాటు తమదే విజయం అని భ్రమిస్తుంది. అది ఎవరికైనా అంతే జరుగుతుంది. అంతా ఫీల్ గుడ్ ఫ్యాక్టరే కనపడుతుంది. గతంలో వైసీపీ అధినేత జగన్ కూడా 151 నియోజకవర్గాల్లో గెలుపు సాధించగాలనే ఆయనను ఎవరూ పట్టుకోలేకపోయారు. ఇక మరో ముప్ఫయేళ్లు తానే సీఎం అని చెప్పుకొచ్చారు. టీడీపీ పూర్తిగా పతనమయిందని కూడా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అదే తరహాలో కనిపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి 2029 ఎన్నికల్లోనూ తమదే విజయం అని గట్టిగా నమ్ముతున్నారు. తాము చేస్తున్నసంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి తమను మరోసారి అందలం ఎక్కిస్తుందని గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఎమ్మెల్యేలపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. చంద్రబాబు ఎంత కష్టపడినా, పవన్ కల్యాణ్ తాను నీతి నిజాయితీగా ఉన్నానని చెబుతున్నప్పటికీ లోకల్ పాలిటిక్స్ కూటమిని గెలుపుదిశగా నడిపించలేవన్న విషయాన్ని గ్రహించాలి. ఎమ్మెల్యేలు చేస్తున్న పనికి ఏం చర్యలు తీసుకున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో గెలుపు అనేది చాలా కష్టమేనని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేలను మార్చినా, వారి ప్రభావం ఖచ్చితంగా నియోజకవర్గంలో పడుతుందని గత ఎన్నికల్లో వైసీపీ అధినేత తీసుకున్న నిర్ణయాలే ఉదాహరణ అని గుర్తుంచుకుంటే మంచిది. గత ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచిన తర్వాత ఎక్కువమంది నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గానికి సామంతరాజుగా మారిపోయారు. అక్కడ చంద్రబాబు, లోకేశ్ ఆదేశాలు



చెల్లుబాటు కావు. ప్రతిపక్ష బలహీనంగా ఉండటంతో చంద్రబాబు గుడ్డినమ్మకంతో ముందుకు వెళుతున్నారు. పవన్ కల్యాణ్ కూడా వైసీపీని ఇక అధికారంలోకి రానిచ్చేది లేదని బీరాలు పలుకుతున్నారు. కాని 2024 వరకూ ఆ మాటలను జనం నమ్మారు. ఇక పవన్ కల్యాణ్ మాటలను కూడా జనం విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నది వాస్తవం. ఎంత చెప్పినా, ఎన్ని శపథాలు చేసినా.. ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయాలనేవి అందలం ఎక్కించినంత సులువుగానే కిందకు పడేస్తాయన్నవిషయాన్ని మరచి ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. ఎంత బాగా పరిపాలన చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. ఇదిగో అభివృద్ధి అని చాటి చెప్పినా ప్రజలు మార్పు కోరుకుంటారు. అది చంద్రబాబును, పవన్ కల్యాణ్ ను చూసి ఓటెయ్యరు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఈ ఐదేళ్ల పాటు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకుని జనం ఓట్లేస్తారు. పథకాలు ఎవరు వచ్చినా ఇస్తారు. అభివృద్ధి అనేది ఎవరు వచ్చినా జరుగుతుందన్న నమ్మకం జనంలో ఉంటుంది. అదే సమయంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను చూసి మాత్రమే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది పార్టీలకు శాపంగా మారుతుందని గుర్తుంచుకోవాలి. అందుకే గుడ్డిగా నమ్మకుండా మరో నాలుగేళ్ల సమయంలో ఏదైనా పెనుమార్పులు తీసుకు రాగలిగితే తప్ప కూటమి ఓటమి నుంచి బయటపడే అవకాశాలు లేవన్నది విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. మరి చంద్రబాబు ఏం చేస్తారన్నది చూడాలి.

# కొత్త పాలసీలు అక్కరకు వచ్చేనా

**విజయవాడ, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో పరిశ్రమలకు బంపర్ ఆఫర్ ఇస్తుంది. పారిశ్రామికాభివృద్ధి కోసం విన్నూత్న నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు భూములకు తక్కువ ధరకు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తే తలసరి ఆదాయం పెరిగే అవకాశముందని అంచనా వేసి సరికొత్త విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం కింద ఎకరా భూమిని కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకు కేటాయించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. .. ప్రభుత్వం తెచ్చిన 'టెక్‌హబ్ పాలసీ 4.0' ప్రకారం, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాల్లో భూములు కేటాయించనున్నారు. ఫార్చ్యూన్-500, ఫోర్బ్స్ గ్లోబల్ జాబితాలో ఉన్న పెద్ద ఐటీ సంస్థలు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా పేర్కొనడంతో బడా కంపెనీలను ఆకట్టుకునే ప్రయత్నమని చెప్పక తప్పదు. కంపెనీలు మూడేళ్లలో కనీసం మూడు ఉద్యోగాలు సృష్టించాలన్నది ప్రభుత్వం విధించిన ప్రధాన షరతు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ఐటీ నగరాలతో పోటీపడి, రాష్ట్రాన్ని ఒక ప్రధాన టెక్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు కేటాయించారు. మరికొన్ని ప్రముఖ కంపెనీలు కూడా క్యూ కట్టే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి.కేబినెట్ ఆమోదం పారిశ్రామికవేత్తలను ఆకర్షించడమే కాకుండా... ఈ పథకం చూడటానికి పారిశ్రామికవేత్తలకు ఆకర్షణ కోసమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ శాతం తగ్గించేందుకు ఉపయోగపడుతుందని భావించి కొత్త పాలసీని ప్రకటించారు. భూములు కారు చౌకగా ఇస్తున్నందున భూముల కోసమని కాకుండా, తమ కంపెనీ విస్తరణ కోసమయినా రాష్ట్రానికి వస్తారని కూటమి ప్రభుత్వం ఆశగా ఉంది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వెనకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తేవడంతో ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగింది. మొన్నటి ఎన్నికల సమయంలో అది కూడా ఆయన గెలుపునకు తోడ్పడింది. ఇప్పుడు అదే విధంగా తక్కువ ధరకు భూములిచ్చైనా భారీ పరిశ్రమలను తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. చంద్రబాబు సర్కార్ చేస్తున్న ఈ ప్రయత్నం ఫలిస్తే మరొకసారి విజయానికి దగ్గరగా వెళతామన్న నమ్మకంతో పార్టీ నేతలున్నారు.

# పిఠాపురం వాసులకు కానుకలే కానుకలు

**కాకినాడ, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తన నియోజకవర్గం పిఠాపురంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఒక రోజు ముందుగానే ప్రత్యేకంగా జరిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న దాదాపు 2,000 మంది ఉపాధ్యాయులు , జూనియర్ కళాశాలల్లోని అధ్యాపకులకు ఆయన కానుకలు అందజేశారు. మహిళా ఉపాధ్యాయులకు చీరలు, పురుష ఉపాధ్యాయులకు ప్యాంటు-షర్టు బహుమతులుగా ఇచ్చారు. ఈ కానుకలను పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లోని విద్యాశాఖ కార్యాలయాల ద్వారా ఒక ప్రత్యేక బృందం గురువారం ఉదయం పంపిణీ చేసింది. అధ్యాపకులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కల్యాణ్ ఇటీవల శ్రావణ మాసం సందర్భంగా.. పది వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తన పుట్టింటి ఆడపడుచుల్లాగా చీర, రూపు, పసుపు, కుంకుమ ఇచ్చారు. మనస్ఫూర్తిగా పూజ చేసుకున్నాం అంటూ పలువురు మహిళలు సంతోషం వ్యక్తంచేశారు. అంతకు ముందు రాఖీ సందర్భంగా ఠాపురం నియోజకవర్గం పరిధిలోని వితంతువులకు, ఒంటరి మహిళలందరికీ సోదరుడిగా నేను ఉన్నాననే భరోసా కల్పిస్తూ కానుకలు పంపించారు. పిఠాపురంలో తల్లిదండ్రులు లేని వారి కోసం పవన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు తన వేతనాన్ని ఇస్తున్నారు. ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం... మిగిలిన వేతనం వారి బాగోగుల కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రతి నెలా ఇంటి వద్దనే అందిస్వితున్నారు. ఉపముఖ్యమంత్రిగా వచ్చే జీతం అంతా అనాథలకే వెచ్చిస్తున్నారు

# అరుణ... కథ చాలా ఉంది..

**నెల్లూరు, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**
మన వ్యవస్థ చాలా గొప్పది. అందువల్లే ప్రజాస్వామ్యం ఇప్పటికీ ఇంకా కొనసాగుతూనే ఉంది. కానీ కొంతమంది వ్యక్తుల వల్ల వ్యవస్థ సర్వనాశనమవుతోంది. ప్రజాస్వామ్యం అనే మాటకే తప్పుడు అర్థం వస్తోంది. కొంతమంది వ్యక్తులు చేసే తప్పుడు పనుల వల్ల మన రాజ్యాంగం నగుబాటుకు గురవుతోంది. ఎంతో గొప్ప లక్ష్యంతో మన వ్యవస్థను పెద్దలు నిర్మించారు. కానీ తప్పుడు వ్యక్తుల వల్ల ఆ వ్యవస్థ మొత్తం సర్వనాశనం అవుతోంది. అలాంటిదే ఉదంతం కూడా..మనదేశంలో అన్ని రంగాలను రాజకీయ శక్తి ప్రభావితం చేస్తుంది. ఎంతటి గొప్ప వ్యవస్థ అయినా సరే రాజకీయ నాయకుల ముందు తలవంచాల్సిందే.. అది ఆమెకు నచ్చింది. పుట్టింది సామాన్య కుటుంబంలో అయినప్పటికీ.. గొప్పగా ఎదగాలని.. పదిమందితో జేజేలు కొట్టించుకోవాలని ఆమెకు ఉండేది. వాస్తవానికి ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఆమె సన్మార్గంలో వెళ్తే పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు. కానీ కష్టపడే ఓపిక ఆమెకు లేదు. దేన్నైనా సులువుగా సాధించాలని కోరికతో ఆమె అడ్డదారులు తొక్కింది. ఫలితంగా ఆమె అసలు రంగు బయటపడి ఇప్పుడు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తోంది.ఇటీవల కాలంలో నెల్లూరులో అరుణ గురించి విపరీతమైన చర్చ జరిగింది. నేరమయ కార్యకలాపాలతో.. నేరస్తులతో అంటకాగి.. ఆమె ఒక సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. బృందాలను నియమించుకొని అడ్డగోలు కార్యకలాపాలకు పాల్పడింది. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన ఒక యాప్ ను తనకు అనుకూలంగా మార్చుకుంది. దానిని తన రాజకీయ జీవితానికి ప్రచారంగా వాడుకుంది. పోలీసులతో సన్నిహిత సంబంధాలను మొదలుపెట్టింది. వారితో రాసలీలలు కొనసాగించింది. వాటిని వివిధ రూపాలలో చిత్రీకరించడం.. వాటి ద్వారా పోలీసు ఉన్నతాధికారులను బెదిరించడం.. తనకు అనుకూలంగా అన్ని పనులు చేసుకోవడం.. ఇలా సాగిపోయింది ఆమె వ్యవహారం. ఏకంగా ప్రభుత్వ పరిపాలనకు గుండెకాయ లాంటి సచివాలయం దాకా ఆమె వెళ్లగలిగింది. వెళ్లడం మాత్రమే కాదు అందరినీ ప్రభావితం చేసింది. ఒకానొక దశలో 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి నెల్లూరు జిల్లాలోని ఏదో ఒక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని ఆమె అనుకుంది. ఒకవేళ వైసీపీ ప్రభుత్వం గనుక మరలా ఏర్పడితే కచ్చితంగా హోం మంత్రి అవుతానని ఆమె చెప్పుకోవడం మొదలుపెట్టింది. చెప్పుకోవడమే కాదు పలు వర్గాల నుంచి డబ్బు కూడా వసూలు చేసింది.నేరమయ వ్యక్తులు.. చీకటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు.. అసాంఘిక శక్తులు.. వీరంతా కూడా ఆమెకు డబ్బును సర్దుబాటు చేశారు. ఆమె అనుకున్నట్టుగా టికెట్ రాకపోవడంతో కొంత ఇబ్బంది పడినప్పటికీ.. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కాకపోవడంతో మరింత నిరాశలో కూరుకుపోయింది. ఇదే క్రమంలో 6 నెలలపాటు నిశ్శబ్దంగా ఉండిపోయింది. కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పడం మొదలుపెట్టింది. తనకు అలవాటైన వీడియో రికార్డులను అందుకు ఉపయోగించుకుంది. ఆ తర్వాత అసలు వ్యవహారం మొదలుపెట్టింది. అయితే ఆమె ఆటకు ఆదిలోనే కూటమి ప్రభుత్వ పెద్దలు అడ్డుకట్ట వేయడంతో.. జైలుకు వెళ్ళింది. లేకపోతే కథ మరో విధంగా ఉండేది. ఏది ఏమైనప్పటికీ ఎక్కడో సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె సన్మార్గంలో పయనించాల్సింది పోయి.. అడ్డదారులు తొక్కింది. చివరికి ఇలా జైలు పాలైంది.

## అధికారులలో కాళేశ్వరం టెన్షన్..

**హైదరాబాద్, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్** ఆ అధికారులకు కొత్త టెన్షన్ పట్టుకుందా? గండం గట్టెక్కాంరా.. దేవుడా అని ఊపిరి పీల్చుకుంటున్న టైంలో? పిడుగు పడ్డట్టయిందా? మళ్లీ క్వశ్చన్ టైం వచ్చేసిందంటూ టెన్షన్ పడుతున్నారా? చివరికి కొందరు రిటైర్డ్ ఐఏఎస్‌లకు కూడా మనశ్శాంతి లేకుండా పోయిందా? ఎవరా ఆఫీసర్స్? ఎందుకు వాళ్ళలో టెన్షన్ పెరుగుతోంది? తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సంచలన నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. అదే ఇప్పుడు స్టేట్‌లోని పలువురు సీనియర్ ఐఏఎస్‌లను టెన్షన్ పెడుతోందట. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను అసెంబ్లీలో పెట్టింది ప్రభుత్వం. దాని మీద సుదీర్ఘ చర్చ జరిగాక సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది సర్కార్. ఆ నిర్ణయమే ఐఏఎస్‌లను షేక్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కుంగుబాటుపై విచారణ కోసం కమిషన్‌ను నియమించగా? 15 నెలల తర్వాత 665 పేజీల నివేదిక అందజేసింది. ఆ నివేదికలో మాజీ సీఎస్ ఎస్కే జోషి, అప్పటి సీఎం సెక్రటరీ స్మితా సభర్వాల్ పని తీరును తప్పు పట్టింది కమిషన్. సుమారు పది మంది ఐఏఎస్ లను విచారించి ఇద్దరినే తప్పుపట్టింది. అందర్నీ క్రాస్ ఎగ్జామిన్ చేసి ఫైనల్‌గా ఆ నిర్ణయం తీసుకుంది కమిషన్. అంతకు ముందు ప్రాజెక్టులో పని చేసిన వివిధ స్థాయిల్లోని ఇంజనీర్లను కూడా ప్రశ్నించింది.

# ఉత్తరాంధ్రపై కూటమి ఫోకస్



**విశాఖపట్టణం, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**
చంద్రబాబు- పవన్ ఫోకస్ అక్కడే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. ఏపీలో టీడీపీ కూటమి నేతలు ఉత్తరాంధ్ర మీద పూర్తి ఫోకస్ పెట్టేశారు అందుకే వరుసగా పర్యటనకు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఒకరి తరువాత ఒకరు ఉత్తరాంధ్రాకు వస్తూనే ఉన్నారు. చంద్రబాబు విషయమే తీసుకుంటే గత నెల 29న వచ్చి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న బాబు సెప్టెంబర్ 2న మరోసారి విశాఖ వచ్చి స్థానిక అధికార కార్యక్రమాల్లో పాల్గొన్నారు తిరిగి ఈ నెల 5న ఆయన విశాఖ వస్తున్నారు. ఒక వారంలో మూడు సార్లు బాబు రావడం అంటే రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అయితే గత నేల చివరిలో నాలుగు రోజుల పాటు విశాఖలో ఉన్నారు ఆయన జనసేన పార్టీ సమావేశాలను నిర్వహించారు బహిరంగ సభతో ఆయన విశాఖ జనాలను పలకరించారు. తిరిగి పవన్ కళ్యాణ్ ఈ నెల 5న విశాఖ వెళ్లారు ఆయన అల్లూరి జిల్లా అరకులోని గిరిన ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు. ఆదివాసీల పండుగలో ఆయన పాల్గొంటారు అని అంటున్నారు. నారా లోకేష్ కూడా గత నెలలో మూడు రోజుల పాటు విశాఖలో ఉంటూ స్థానికంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన ఢిల్లీ పర్యటన తరువాత వచ్చే వారంలో విశాఖకు వస్తారని అంటున్నారు. కూటమిలోని ముగ్గురు అగ్ర నాయకులు విశాఖతో పాటు ఉత్తరాంధ్ర మీద దృష్టి పెట్టడానికి కారణం ఈ ప్రాంతాన్ని తాము విస్మరించడం లేదని బలంగా చెప్పడానికే అని అంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. దానిని వైసీపీ కూడా హైలెట్ చేసింది. దాంతో 2019 ఎన్నికల్లో టీడీపీ బాగా దెబ్బ తిన్నది. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజధాని విశాఖ అని ప్రకటించింది కానీ అమలు చేయలేకపోయింది. విశాఖ వాసులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు రాజధాని అమరావతిగా ఉండడానికి సమ్మతి తెలిపినా తమ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని తీవ్రంగా కోరుకుంటున్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ అయితే లేదని అంటున్నారు. ఇపుడు చూస్తే అమరావతి చుట్టూనే కూటమి ప్రభుత్వం ఆలోచనలు ఎక్కువగా తిరుగుతున్నాయని వైసీపీ విమర్శిస్తోంది. తాజాగా వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ఈవెంట్లు అమరవతిలో పేమెంట్లు అని హాట్ కామెంట్స్ చేశారు. విశాఖను కేవలం వాడుకుని వదిలేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుశా ఇలాంటి విమర్శలు కూడా కూటమిని ఆలోచనల్లో పడవేసి ఉంటాయని అంటున్నారు అందుకే ఉత్తరాంధ్రాను తాము ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని చెప్పడానికి వరసగా పర్యటనలు చేయడమే కాకుండా ఎవరో ఒకరు తరచూ అధికారిక పర్యటనలతో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జనాలలో ఉండేలా చేసుకుంటున్నారు అని అంటున్నారు. అయితే మాటలు ప్రకటనలు ఎంత ఘనంగా ఉన్నా అభివృద్ధి కూడా అంతే గంభీరంగా సాగితేనే ఫలితం ఉంటుంది అని అంటున్నారు.

# ప్రైవేటీకరణం...

**ఏలూరు, సెప్టెంబర్ 5, లక్ష్యం న్యూస్**
వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో రకమైన ఊహాగానాలు వస్తున్న వేళ.. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను.. నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అదే సమయంలో భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఇలాంటి ప్రైవేటీకరణ వ్యాఖ్యలు చేసే బాధ్యతారహిత పార్టీలకు చెందిన నేతలు.. ఇక నుంచైనా తమ ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.నష్టాల్లో నడుస్తున్న వైజాగ్ ఉక్కు పరిశ్రమను.. తిరిగి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు.. కేంద్రం కొన్ని కఠిన నిర్ణయాలను అమలు చేస్తోందని భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తారంటూ ఆరోపణలు చేసేవారు ఇప్పటికైనా అలాంటి మాటలు మాట్లాడొద్దని పేర్కొన్నారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసిన కేంద్రమంత్రి.. అది పరిశ్రమను కాపాడేందుకేనని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ భవిష్యత్‌ను కూడా కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అంతా సహకరించాలని కోరారు.విశాఖ ఉక్కు పరిశ్రమ భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదని ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు, ట్రేడ్ యూనియన్ నేతల సాయంతో తిరిగి పరిశ్రమను లాభాల బాట పట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో దేశంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని కేంద్రమంత్రి వెల్లడించారు. సామాన్యుల జీవితాల్లో సమూల మార్పులు రానున్నాయని పేర్కొన్నారు. 4 శ్లాబులు ఉన్న జీఎస్టీని 2 శ్లాబ్‌లకు తీసుకురావడంతో రానున్న రోజుల్లో ప్రజలకు మరింత వెసులుబాటు కలగనుందని తెలిపారు.ఇక నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వేలు, నేషనల్ హైవేలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని శ్రీనివాసవర్మ వెల్లడించారు. ఎన్‌హెచ్-165 రహదారి విస్తరణకు రూ.3,200 కోట్లతో డీపీఆర్ సిద్ధమైందని స్పష్టం చేశారు. అతి త్వరలోనే నరసాపురం - చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం కానున్నట్లు వివరించారు. ఇక నరసాపురం - అరుణాచలం ఎక్స్‌ప్రెస్ రైలును రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక అన్ని గవర్నమెంట్ ఆఫీసులు ఒకే దగ్గర ఉండేలా కలెక్టరేట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు.

**కార్మిక సంఘాల దోబూచాలాట**

విశాఖ స్టీల్ ఉద్యమం కొనసాగుతోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నిస్తోందని ఉద్యోగులతో పాటు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ అటువంటిదేమీ లేదని కూటమి నేతలు చెబుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ జరగదని తేల్చి చెప్పారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ లోని ప్రధాన విభాగాలకు సంబంధించి ప్రైవేటీకరణ జరిగిపోతోంది. ఇటువంటి తరుణంలో కార్మికులతోపాటు ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఇటువంటి తరుణంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ట్రోల్ చేస్తున్నాయి.వాస్తవానికి ఎంపీ శ్రీ భరత్ కొంతమంది కార్మిక సంఘ నాయకుల విషయంపై మాట్లాడారు. తన వద్దకు వచ్చి ఒకలా మాట్లాడుతున్నారని.. బయటకు వెళ్లి తనపై దుష్ప్రచారం చేస్తున్నారని.. మాటలను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది కార్మిక నాయకులకు నైతిక విలువలు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ కాంట్రాక్టు పోస్టులను లక్షలకు లక్షలు అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆ నాయకులే కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గాజువాక లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియా ప్రతినిధులను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కార్మిక నాయకులది రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజలే అలాంటి వారిపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరగదని కూటమినేతలు చెబుతున్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం రూ.11 వేల కోట్లకు పైగా నిధులను సమకూర్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే ఆ ప్లాంట్ ఉత్పత్తి కోసమే ఈ నిధులను చెబుతుండగా.. అటువంటప్పుడు సొంత గనులు కేటాయించవచ్చు కదా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల 32 విభాగాలకు సంబంధించి ప్రైవేటీకరణ జరిపిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగదని.. కూటమి నేతలు మోసం చేస్తున్నారన్న విమర్శలు వైసీపీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే వైసిపి ముసుగులో కొంతమంది కార్మిక నేతలు మాట్లాడుతున్నారన్న అనుమానం టిడిపి నాయకుల్లో ఉంది. అందులో భాగంగానే ఎంపీ శ్రీ భరత్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO